
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 23 ఆగస్టు 2025 16 పేజీలు



# పౌర సౌకర్యాల లోపం
# గ్రామాల్లో అభివృద్ధి మందగమనం





సూర్య కరీంనగర్ ప్రతినిధి

గ్రామాల్లో ప్రాథమిక పౌరసౌకర్యాలు లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడం, వీధి లైట్లు వెలగకపోవడం, శుభ్రత లోపించడం వంటి సమస్యలు తీవ్రంగా పెరిగిపోతున్నాయి. ఫలితంగా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుండగా, అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఆగిపోయినట్టే అవుతున్నాయి. చాలా గ్రామాల్లో డ్రైనేజీ లు మూసుకుపోయి నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, చీమలు, దుర్వాసనతో ప్రజలు విపరీతంగా ఇబ్బంది పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు తరచూ వ్యాధులకు గురవుతున్నారు.

2లో

- డ్రైనేజీలు మూసుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు
- వీధి లైట్లు వెలగక చీకట్లో ప్రమాదాలు
- శుభ్రత లోపం చెత్తకుప్పలతో ఆరోగ్యానికి ముప్పు
- నిధులు లేక కుంటుపడుతున్న పాలన

## పాడి పరిశ్రమ రంగం అభివృద్ధికి
# తెలంగాణ ప్రభుత్వం కృషి

- రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రజా ప్రభుత్వం చేయూత అందిస్తుంది
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సూర్య చందుర్తి.

పాడి పరిశ్రమ రంగం అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తూ పాడి రైతులను ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పసుల జాతరలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘం వారి ఆధ్వర్యంలో చందుర్తి మండలం సనుగుల గ్రామంలో లబ్దిదారులకు పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై గెదలను పంపిణీ చేశారు.. గోవిందరాజుల స్వామివారిని ప్రభుత్వ విప్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ (మిగతా 2లో)

# పల్లె దవఖానతో పేద ప్రజలకు మెరుగైన వైద్యం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య పెగడపల్లి 2లో



# అంగన్వాడిల్లో అన్ని సేవలు

- తల్లిదండ్రులు అంగన్వాడీని సందర్శించండి
- ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలి
- శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి



# పాడి పరిశ్రమ రంగం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని తెలిపారు..గతంలో ప్రతి గ్రామంలో పశు సంపద ఉండేది కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా పశు సంపద తగ్గిపోతుందని అన్నారు.ప్రస్తుతం మారుమూల ప్రాంతాల్లో సైతం పాల ప్యాకెట్ల పై ప్రజలు ఆధారపడు తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల ద్వారా పాడి రైతులకు చందుర్తి మండల పరిధిలో 21 యూనిట్లను, సనుగులలో 7 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు..మీరు ముందుకు వస్తే ప్రతి ఇంటికి ఒక గేదెను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తామని తెలిపారు...ఇప్పుడు ఉన్న యూనిట్లకు అదనంగా మంజూరు అయ్యేలా చేస్తానని తెలిపారు.. స్వయం ఉపాధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు..మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు.. గతంలో ఇందిరమ్మ పేదలకు ఇళ్ళు ఇస్తే మల్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో మళ్ళీ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు.. పది సంవత్సరాలు ప్రజలు ఎదురు చూసిన రేషన్ కార్డులు పంపిణీ చేయ దం జరిగిందని,దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో సన్నం బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్య శ్రీ 10 లక్షల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు..

**- ఎర్ర చెరువు పటేల్ చెరువులకు ప్రత్యేక ప్రణాళికలు**

సనుగుల గ్రామంలోని ఎర్ర చెరువు పటేల్ చెరువుల,ఆశిరెడ్డిపల్లి కొత్తచెరువు కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఇందులో భాగంగా ఉన్నటువంటి రోజున అధికారులు సర్వే చేశారని త్వరలోనే నివేదిక రానున్నట్లు తెలిపారు.. ఈ చెరువులో మన ప్రాంతంలో తూర్పు పడమరల ఉన్నాయని ఇవి పూర్తిగా నీటితో నిండితే మన ప్రాంతంలో భూగర్భ జలాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు సాగునీటితో పాటు త్రాగునీరు పుష్కలంగా ఉంటుందని పేర్కొన్నారు..గతంలో సిరిసిల్లకు ఎన్టీఆర్ వచ్చిన సందర్భంగా వారి నోటి నుండి ఎర్ర చెరువు పటేల్ చెరువు అని విన్నామే కానీ మళ్లీ వాటిని పట్టించుకున్న వారే లేరని అన్నారు.. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో మీ బిడ్డగా వాటి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.సనుగుల గ్రామంలోని గంగిరెద్దుల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం తో పాటు మిగతా పనులను తొందరగా ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నియోజకవర్గ, మండల నాయకులు,, జిల్లా, మండల అధికారులు, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల్లో అన్ని సేవలు – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అన్ని సేవలు అంది స్తున్నామని, తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రా లను సందర్శించి ఇక్కడ సేవలు పరిశీలించి తమ పిల్లల్ని చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య మాత్రమే కాకుండా పిల్లల సంపూర్ణ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి ఉంటుందని తెలిపారు. అంగన్వాడి, ఆరోగ్యశాఖ సమన్వయంతో పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ వంటివి తరచుగా పరిశీలిస్తారని తెలిపారు. దీనివల్ల పిల్లల్లో ఏమైనా లోపాలు ఉన్నా, ఎదుగుదలలో తేడాలు గమనించిన ముందే అప్రమత్తం చేస్తారని అన్నారు. ప్రతి పిల్లవాడికి రికార్డు నమోదు చేస్తారని తెలిపారు. పిల్లల్లో లోపాలు గుర్తిస్తే పరిష్కరించేందుకు వివిధ ఆస్పత్రులకు రిఫర్ చేస్తారని తెలిపారు. పుట్టిన పిల్లల నుండి ఆరు సంవత్సరాల వరకు వయసును బట్టి వారి ప్రవర్తన, ఎదుగుదలలో మార్పులు ఉండాలని, వాటిని అంగన్వాడీ ఆరోగ్య సిబ్బంది గమనిస్తారని, తద్వారా శిశువు ఆరోగ్యాన్ని



అంచనా వేస్తారని తెలిపారు. ఇవన్నీ ప్రైవేట్ పాఠశాలలో ఉండవని తెలిపారు. అందువల్ల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తు న్నామని, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు కావలసిన అన్ని మందులు అందుబాటులో ఉంచుతున్నా మని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని మహిళలంతా ఆరోగ్యంగా ఉండాలని సూచిం చారు. మహిళలు తమ సమస్యలు శుక్రవారం సభలో తెలియజేయవచ్చని, అధికారులు పరి ష్కారం చూపుతారని అన్నారు.అనంతరం గర్భి ణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.

**-అంగన్వాడి కేంద్రం సందర్శన**

దుర్శేడు అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. పూర్వ ప్రాథమిక విద్య నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. వారందరికీ రోజువారీగా అందించే భోజనాన్ని స్వయంగా వడ్డించారు. సిలబస్ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్య బోధిం చాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. క్రమం తప్పకుండా పిల్లల బరువు ఎత్తు కొలవాలని అన్నారు.

**- ప్రభుత్వ పాఠశాల సందర్శన**

దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలలోని తరగతి గదులను కలెక్టర్ పరిశీలిం చారు. ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. వారితో ఇంగ్లీష్ పాఠం చదివిం చారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాల కు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లిదండ్రుల సమావేశాలు తరచుగా నిర్వహిస్తూ పిల్లల ప్రగతిని వివరించా లని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకట రమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ సబిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పేదలకు కేటాయించిన స్థలంలో డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**

**సూర్య జమ్మికుంట**

అర్హులైన పేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో అక్రమంగా డంపింగ్ యార్డ్ కు కేటాయించడం సిగ్గుచేటని, వెంటనే డంపింగ్ యార్డ్ ని ఎత్తివేసి ఇందిరమ్మ ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం అర్హులైన పేదలతో రెవిన్యూ కార్యాలయం వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించి కార్యాల యం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీఓ రమేష్ బాబుకు వినతి పత్రం ఇచ్చారు. ఆర్డీవో మాట్లాడుతూ సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 275, 77, 78లలో అర్హులైన పేదలను గుర్తించి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2006 సంవత్స రంలో సుమారు 370 మంది కి నివేశన స్థలాలు కేటాయించారని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కు కేటాయించడం మూలంగా ఇళ్ల మధ్యలో మున్సిపాలిటీ వారు చెత్తాచెదారం వేస్తూ ఇబ్బందులు పెడుతు న్నారన్నారు.పేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో అక్రమంగా కేటాయించిన డంపింగ్ యార్డ్ తొలగించి, పేదలకు నివాసయోగ్యానికి ఉపయోగపడే విధంగా మౌలిక వసతులైన కరెంటు నీళ్ల సౌకర్యం రోడ్ల సౌకర్యం కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్ర మంలో సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్ మండల కమిటీ సభ్యులు బాసిర సంపత్ రావు, దండిగారి సతీష్, కన్నం సదానం దం, వద్లూరి కిషోర్, అర్హులైన పేద లబ్ధిదారులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, గూడెం రాజు, ఎండి ఫయాజుద్దీన్, కనకం సరోజన, మేకల రాజేందర్, దామెర సంతోష్, విజయ, మార్త కృష్ణవేణి, సుమతి, మధునయ్య, సమ్మయ్య, హేమలత, స్వప్న తదితరులు వందమంది పాల్గొన్నారు.



## పౌర సౌకర్యాల లోపం.. గ్రామాల్లో అభివృద్ధి మందగమనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మరోవైపు వీధి లైట్లు సకాలంలో వెలగకపోవడం వల్ల రాత్రివేళల్లో రహదారులు చీకటితో కమ్మేసి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితిని విద్యార్థులు, ఉద్యోగులు తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. శుభ్రతలో కూడా పరిస్థితి మరింత దిగజారిపోతుంది. చెత్తను సకాలంలో తీసుకుపోకపోవడం, మురికివాడల్లో పేరుకుపోవడం వల్ల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోంది. ప్రజలే డబ్బులు వెచ్చించి చెత్తను తొలగించుకునే పరిస్థితి నెలకొంది. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిధులు కేటాయించినా, అవి సక్రమంగా వినియోగం కావడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను నిర్వర్తించకపోవడంతో పరిస్థితి దారుణంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పౌరసౌకర్యాల లోపం కారణంగా అభివృద్ధి మందగిస్తోందని, ప్రాథమిక అవసరాలను తీర్చడంలో విఫలమైన అధికారులను ప్రశ్నించే సమయం వచ్చిందని స్థానికులు పేర్కొంటున్నారు. తక్షణమే డ్రైనేజీ శుభ్రపరచడం, వీధి లైట్లు మరమ్మతు చేయడం, శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## పల్లె దవఖానతో పేద ప్రజలకు మెరుగైన వైద్యం

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**



పల్లె దవఖానతో గ్రామీ ణ పేద ప్రజలకు మెరు గైన వైద్య సేవలు పొందుతారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొ న్నారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలో శుక్రవారం అంగన్వాడి సెంటర్ భవనం, పల్లె దవఖానల నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన, ఐతు పల్లిలో పల్లె దవఖానను మంత్రి ప్రారంభించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎంఆర్ 53 మంది లబ్ధిదారులకు చెక్కుల ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద గ్రామీణ ప్రజలకు మరింత వైద్య సేవలు అందించడానికి పల్లె ధవా ఖానాలతో వైద్య సేవలు సాధ్యమవుతాయని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేస్తుందని, పల్లెల అభివృద్ధికై పనుల జాతర కార్య క్రమం ప్రారంభించిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, డి ఆర్ డి ఏ రఘువరన్, డి డబ్ల్యు ఓ నరేష్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, ఆర్డిఓ మధుసూదన్ గౌడ్, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్, ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ బి రవీందర్, పి ఆర్ డి ఈ సిహెచ్ అశ్విన్ కుమార్, మండల వైద్యాధికారి నరేష్, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఒరుగల శ్రీనివాస్, పూసాల తిరుపతి శోభ, మూల రామ్ రెడ్డి, సంది మల్లారెడ్డి, మద్దెల సుధీర్, కడారి తిరుపతి, సింగ సాని స్వామి, తడగొండ రాజు, తిరుపతి చాట్ల విజయభాస్కర్, కిషన్, సుంకె దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్ర విజయవంతం చేయాలి

**- వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్**



ఈనెల 24న చొప్పదండి నియోజకవర్గంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టనున్న జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు.కొత్తపల్లి ప్రజా కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి డివిజన్, మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున రాజేందర్, అర్ష మల్లేశం, ఆకుల నరసన్న, డా. అంజన్ కుమార్, మాచర్ల ప్రసాద్, గంట శ్రీనివాసు, కోటగిరి భూమా గౌడ్, కర్ర రాజశేఖర్, రామ్ రెడ్డి, పత్తేమ్ మోహన్, గుమ్మడి రాజకుమార్, అటపు వేణు, మీసా రమాదేవి, నిరళ్ల సబిత తదితరులు పాల్గొన్నారు.రాజేందర్ రావు గణపతి నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించాలని సూచించారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 23 ఆగస్టు 2025 3


### టీయూడబ్ల్యూజేహెచ్-143

# సేవాభావంకు అభినందనీయం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- ప్రెస్ క్లబ్, మెడికవర్ ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లోని మహా లింగేశ్వర గార్డెన్‌లో శుక్రవారం క్లబ్-మెడికవర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది వరకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది, ఈ విషయాన్ని టీయూడబ్ల్యూజే హెచ్-143 వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసి చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహాలింగేశ్వర గార్డెన్‌లో జరిగిన ఈ శిబిరంలో మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనీష్ పబ్బ (కార్డియాలజిస్ట్), డాక్టర్ లోకేష్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాకేష్ (ఆర్థోపెడిక్ సర్జన్) వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఈసీజీ, టూ డీకో వంటి పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉన్న వారిని మెడికవార్ హాస్పిటల్‌కి వచ్చి



వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్, మెడికవర్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం పేద మధ్యతరగతి వారికి లాభం చేకూర్చేలా పరీక్షలు నిర్వహించడం వారి సేవా భావానికి అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించాలని మెడికవర్ వైద్య సిబ్బంది నిర్వాహకులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారు అని తెలిపారు. వైద్యపరంగా పేదలకు మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేద, మధ్య తరగతి వారు ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని, వారికి అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని కృషిచేసిన ప్రెస్ క్లబ్- మెడికవర్ ఆసుపత్రి వారిని అభినందించారు. అనంతరం రఫీ మాట్లాడుతూ నియోజకవర్గ, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు అని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చుతో లభించే వైద్య పరీక్షలు ఇక్కడ ఉచితంగా అందించడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరిగిందని మహమ్మద్ రఫీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెటింగ్ హెడ్ శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. మెడికవర్ వైద్య సిబ్బంది, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి అయాచితుల జితేందర్ రావు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీ, కొత్వాల్ శ్రీనివాస్, కోశాధికారి కమలాకర్, సంఘ సభ్యులు ఓరగంటి విష్ణు, దేవరాజు, వేణు, హరీష్, ప్రవీణ్ కుమార్, సంతోష్, పంపరి నాగరాజు, సంటి రాజేందర్ తదితర ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ అసమర్థత వల్లే రైతులకు యూరియా కష్టాలు

**- గత సంవత్సరం మిగులు యూరియా ఎటు పోయిందో ప్రభుత్వం చెప్పాలి**

**- బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి డిమాండ్**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్లే రైతులు యూరియా కష్టాలు ఎదు ర్కొంటున్నారని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి ఆరోపించారు. శుక్ర వారం సిరిసిల్ల పట్టణంలోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యూరియా, డిఏపీ అందుబాటులో లేక రైతులు కష్టాలు పడుతున్నారని విమర్శించారు. గత పది సంవత్సరాల ప్రభుత్వాలు రైతుల అవసరాలను పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ముందస్తు చర్యలు తీసుకోలేకపోయిందని మండిపడ్డారు. రైతులకు ఎంత యూరియా అవసరమో కేంద్రానికి నివేదిక పంపితే, కేంద్రం అంతే పరిమాణంలో పంపించేందుకు సిద్ధంగా ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, గత సంవత్సరం వచ్చిన రబి సీజన్ లో 12.47 లక్షల మెట్రిక్ టన్నులు అందాయని 2.67 లక్షల మిగులు యూరియా ఎక్కడికి పోయిందో, అది ఏ బ్లాక్ మార్కెట్‌కి తరలించబడిందో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. గత సీజన్‌లో కంటే 80 నుండి 90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా అవసరం అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా అంచనా వేయకపోవడమే రైతుల ఇబ్బందులకు కారణమని గోపి ఆరోపించారు. అదే సమయంలో సిరిసిల్లలో జరిగిన కాంగ్రెస్ సమావేశంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. ఓటు చోరీ విషయంలో కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓటు దొంగతనంతో గెలవాలనుకుంటుందని అన్నారు. బీహార్ ఎన్నికల్లో 65 లక్షల ఓట్లు గల్లంతు అయ్యాయని కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఓట్లను ఎలక్షన్ కమిషన్ చూపించిందని అన్నారు. ఓట్ చోరీ అని ఆరోపిస్తున్న కాంగ్రెస్ పార్టీ, అదే సమయంలో కర్ణాటక, తెలంగాణలో ఏ విధంగా అధికారంలోకి వచ్చారో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బర్కం వెంకటలక్ష్మి, శీలం రాజు, మండలాల అధ్యక్షులు రేపాక రామచంద్రం, మిరాల్కర్ బాలాజీ, కోడె రమేష్, సౌల్ల క్రాంతి కుమార్, మోకిలే విజయేందర్, బూరుగుపల్లి పరమేష్, బుర్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, బోయినపల్లి**



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు సిసి రోడ్డు స్తంభంపల్లి అంగన్వాడి భవన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. సీసీ రోడ్డు విలువ 25 లక్షలు అంగన్వాడి భవనం 15 లక్షల రూపాయల విలువ గల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. డిఆర్డిఓ శేషాద్రి, ఎంపీడీఓ జయశీల, ఇంచార్జ్ తహసిల్దార్ బుపేష్, ఏపీఓ సబిత, ఈఈపిఆర్ సుదర్శన్ రెడ్డి, ఏఈపిఆర్ సాయి తేజ, ఏఎంసీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ సుధాకర్, ప్యాక్స్ చైర్మన్ వెంకట్రామారావు, దుర్గారెడ్డి, వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రజాప్రతినిధులు, అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల, కార్యదర్శి అనిల్, మల్టీపర్పస్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ఉపాధి హామీ పనుల జాతర

**- సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ**

**సూర్య, గంభీరావుపేట**



మండల కేంద్రంలో ఉపాధి హామీ పను ల జాతరలో భాగం గా రూ.25 లక్షల వ్యయంతో మానేరు వాగు దగ్గర స్మశాన వాటికకు వెళ్లే సిసి రోడ్డును ఎంపీడీవో రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఉపాధి హామీలో నిర్మించిన నేవూరి విమలకు చెందిన పశువులపాక పూర్తవడంతో రూ. 91వేల ప్రొసిడింగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఏం అరుణ పంచాయతీరాజ్ ఏఈ వేణు, టెక్నికల్ అసిస్టెంట్ చారి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు కోటలింగం, ఏడబోయిన ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, కాంట్రాక్టర్ నారాయణరావు, పలువురు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రోత్సవాలు నిర్వహించుకోవాలి

**- సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి**

**సూర్య, ఇల్లంతకుంట**



వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, శాంతియుతంగా నిర్వాహకులు జరుపుకోవాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి అన్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులతో, యువకులతో ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించవద్దని, పోలీస్ శాఖ సూచనలు పాటించి, నవరాత్రి ఉత్సవాలు నిర్వహించు కోవాలన్నారు. డిజె సిస్టం పూర్తిగా నిషేధించబడిందని, మండపానికి సెస్ అధికారుల అనుమతితో విద్యుత్ సరఫరా తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా మండపాల నిర్వహకులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, సత్యనారాయణ, కొమురయ్య, రమణ రెడ్డి, కానిస్టేబుల్ వెల్మ శ్రీకాంత్ రెడ్డి, గంగరాజు, అనిల్, మండపాల నిర్వహకులు, యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు...

# డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నాం

## - తొమ్మిది నూతన సైన్స్ ల్యాబ్‌ల మంజూరు - ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు నాణ్యమైన విద్యాబోధనకు కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "పల్లెల్లో పనుల జాతర" కార్యక్రమంలో భాగంగా 10 లక్షలతో నిర్మించను న్న వంటగది నిర్మాణానికి శంకుస్థాపన చేసి, మోడల్ స్కూల్లో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మోడల్ స్కూల్లో వసతులు,విద్య బోధన, బోజన వసతి గురించి తెలుసుకొని, విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సైతం



వేసవిలో నూతన సాంకేతిక పై కోచింగ్ ఇవ్వడం జరిగిందనీ, నేడు ప్రభుత్వ పాఠశాలలో ఎఐ సాంకేతికతపై విద్య బోధన జరుగుతుందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో తొమ్మిది సైన్స్ ల్యాబ్ లు మంజూరు అయ్యాయనీ, త్వరలోనే వాటి నిర్మాణం పూర్తి చేసి నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం ద్వారా నాణ్యమైన భోజన వసతి కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంఈఓ గాయత్రి,ఎంపీఓ రవి బాబు, డిఈ మిలింద్, ఏఈ రాజ మల్లయ్య, మాజీ సర్పంచ్‌లు రజిత, శేఖర్, బొడ్డు దామోదర్, ప్రిన్సిపాల్ సరిత దేవి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## - డిఎస్పి రఘు చందర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డిఎస్పి రఘు చందర్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో పట్టణ గణేష్ మండప నిర్వాహకులకు గణేష్ నవరాత్రి ఉత్సవాల గురించి విధి నిర్వహణలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని డిజె సౌండ్లతో మండపంలో పెట్టకూడదని అలా పెట్టుకోవడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, వినాయకుని నిమజ్జన శోభా



యాత్ర రోజున శాంతియుత వాతావరణంలో నిమర్జనం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క మండప నిర్వాహకులు ఉదయం నుండే గణేష్ ని శోభాయాత్ర జరుపుకోవాలని అలా చేసుకోవడం వలన ప్రజలు భక్తులు గణేశుని శోభాయాత్రను చూడగలుగుతారని, రాత్రి కావడం వలన భక్తులు గాని ప్రజలు గాని ఉండలేక పోతారని అందుగ్గాను ముందుగానే శోభయాత్ర నిర్వహించుకోవాలని కోరారు. తొమ్మిది రోజులపాటు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని పట్టణ ప్రజలు మండప నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, పట్టణ ఎస్ఐ లు, పట్టణ గణేష్ మండప నిర్వాహకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద డీజేలు పెడితే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటాం

**సూర్య మేడిపల్లి**

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక మేడిపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మేడిపల్లి, భీమారం రెండు మండలాల గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి శుక్రవారం రోజు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మేడిపల్లి, భీమారం రెండు మండలాల తహసిల్దార్ లు మునీందర్, రవి కిరణ్‌లు, భీమారం ఎంపీడీవో నీరజ, ట్రాన్స్కో మేడిపల్లి ఏఈ అర్జున్, సబ్ ఇంజనీర్ హరిప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నవరాత్రులలోగణేష్ గణేష్ మండపాలలో ఎవరైనా నిర్వాహకులు డిజె సప్పులు పెట్టినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. నిర్వాహకులు ప్రతి మండపం దగ్గర విద్యుత్తుకు సంబంధించిన భద్రతను పాటించాలని అన్నారు. ప్రతి మండపం ప్రవేశ ద్వారం వద్ద ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ కోసం 1912 హెల్ప్ లైన్ నెంబర్ ను, ట్రాన్స్కో ఏ ఈ, లైన్ మెన్, జేఎల్ఎం ల ఫోన్ నెంబర్లు పెట్టాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ట్రాన్స్కో అధికారులు ఇచ్చిన సూచనలు పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలతో భక్తితో సంతోషంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. అజాగ్రత్తతో చేసే చిన్న చిన్న పొరపాట్ల తో ప్రాణాలు కోల్పోయే ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. ప్రతి ఒక్క నిర్వాహకులు గణేష్ మండపాలను ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. గణపతి మండపాల వద్ద పేకాట ఆడటం కానీ, మత్తు పదార్థాలు సేవించడం కానీ చేయకూడదని తెలిపారు. మేము నిరంతరం మండపాలను పర్యవేక్షిస్తామని ప్రతిరోజు రాత్రి 10 గంటల తర్వాత మైకులు బంద్ చేయాలని, సూచనలను పాటించకపోతే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్క గణేష్ మండపంలో సీసీ కెమెరాలు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రవీందర్

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలో జరగబోయే వినాయక నిమజ్జనం ఏర్పాట్లనుముందుగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పట్టణంలోని బతుకమ్మ వాగు, రామాలయం వాగు, ఎకిన్పూర్ వాగులో విద్యుత్ దీపాలు, భారీకేడ్స్,రోడ్డు మరమ్మత్తు, తాగునీటి



వసతి ఇతర నిమజ్జనం పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సురేష్, మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య కోరుట్ల రూరల్**



కల్లూరులో మురుగు కాలువల కింది భాగంలో ఇంకుడు గుంతల ను పరిశీలించిన జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి గౌతమ్ రెడ్డి త్వరగా రికార్డు చేయాలని ఎఇనీ,ఆర్‌ను ఆదేశించారు. వీరి వెంట ఎంపీడీవో రామకృష్ణ, కార్యదర్శి సరిత, ఏఈ సుచరిత్, టిఎ ధారా సింగ్ పాల్గొన్నారు.

# బిజెపి జగిత్యాల జిల్లా కార్యదర్శిగా సాంబారి కళావతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణానికి చెందిన పద్మ శాలి సంఘం డైరెక్టర్ సాంబారి కళావతిని బిజెపి పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నాయకురాలిగానే కాకుండా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సమర్థవంతంగా భాద్యతలను కళావతి నిర్వహించడం జరిగిందని బిజెపి బలోపేతానికి చేసిన కృషికి గుర్తింపుతో కళావతిని బీజెపి జిల్లా కార్యదర్శి గా నియమించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. తనపై ఎంతో నమ్మకంతో తన నియామకానికి కృషి చేసిన ఎంపీ ధర్మపురి అర్వింద్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్య నారాయణరావు, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుతోపాటు బీజేపీ కార్యకర్తలకు మిత్రులు శ్రేయోభిలాషిలాషులందరికి ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బీర్పూర్ మండలంలో పనుల జాతర కార్యక్రమం ప్రారంభం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమంలో బాగంగా మల్టీ పర్పస్ వ్రర్లకు సన్మానం, పశువుల శెడ్లకు గొర్ల శెడ్లకు శంకుస్థాపన చేయడం 2025 సంవత్సరం లో మంజూరైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కంలో అన్ని గ్రామాలలో పశువుల షెడ్లు, గొర్ల షెడ్లు, కమ్యూనిటీ సోక్ పిట్ లు మార్కింగ్ ఇచ్చి ప్రారంభించడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామా లలో గ్రామ సభలు నిర్వహించి ఎక్కువ రోజులు పని చేసిన ఉపాధి హామీ లబ్దిదారునకు, ఎక్కువ రోజులు పని చేసిన దివ్యాంగులకు, ప్లాంటేషన్ పనిలో ఎక్కువ రోజులు పని చేసిన వారికి, వర్కర్‌ను సన్మానించడం జరిగినది. బీర్పూర్ గ్రామ పంచాయతీ నందు జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ బీమేష్, ప్యాక్స్ చైర్మన్ రాంచెందర్ రావ్, మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, పంచాయతీ కార్యదర్శి నరేష్, మాజి ఉప సర్పంచ్ హరీష్, సైండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో భూమి పూజ కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని పడకల్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మల్టీపర్పస్ వర్కర్లకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, ప్రధానోపాధ్యాయులు, రవికుమార్, సంతోష్, క్షేత్ర సహాయకులు, అశోక్, కరోబార్, స్వప్న, ఈజీఎస్ కూలీలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 23 ఆగస్టు 2025




## సత్యాగ్రహ దీక్ష కు భారీగా తరలిరావాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానికసంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చేపట్టబోయే సత్యాగ్రహ దీక్షకు జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి మద్దతు తెలపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ కోరారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు బీసీ సంఘం నాయకులతో కలిస సత్యాగ్రహ దీక్ష ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్, తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీసీలు రిజర్వేషన్ల విషయంలో అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి(6) ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ, ప్రభుత్వాలు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కూడా బీసీల రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ దీక్షకు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని మించి రిజర్వేషన్లు కల్పించేందుకు గల చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్, జిల్లా యూత్ అధ్యక్షులు నోమూరి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రె కుమార్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ, బింగి రాజు, మల్యాల సంజీవ్, కందుకూరి సత్యనారాయణ, పనుగట్ల శేఖర్ గౌడ్, బొమ్మకుంట రవి, రంగు రాజేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**- తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఫోటోగ్రాఫర్లు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని పెంపొందిం చుకోవాలని తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ అన్నారు. గురువారం రాత్రి స్థానిక నందన గార్డెన్‌లో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా ఫోటోగ్రాఫర్ లు ముందుకు సాగాలన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా పథకాన్ని ప్రవేశపెట్టామని, ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు చనిపోయిన 140 మంది ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు 2 కోట్లపైగా ఆర్థిక సహాయం అందించామన్నారు. ఫోటోగ్రాఫర్ల పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత,రెండు నెలల పాటు పనిచేసుకోలేని స్థితిలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లాలోని 100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు.జిల్లా వ్యాప్తంగా ఒకే రేట్ల పట్టికను ఆవిష్కరించారు. కుటుంబ భరోసా లో ఉండి మరణించిన రామగుండం అసోసియేషన్ సభ్యులు కడమంచి దినేష్ కు చెందిన 4,20,000/- రూ.ల చెక్కును అసోసియేషన్ బాధ్యులకు అందించారు. ఉన్నత చదువుల కొరకు పది మంది విద్యార్థులకు ఐదు వేల రూపాయల చొప్పున చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,సౌత్ ఇండియా ప్రతినిధి,పూజా ల్యాబ్ అధినేత రాజేష్ రెడ్డి,రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమాల కేదార్ రెడ్డి,కరీంనగర్ జిల్లా అధ్యక్ష,కోశాధికారులు తుమ్మ చందు, మధు,మంచిర్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారులు అప్పాసు రామన్న,శ్వాస తిరుపతి, ముక్కెర శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి,కోశాధికారి యం.డి ఇర్ఫాన్, అల్లం సతీష్,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, జిల్లాలోని పట్టణ, మండల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,కోశాధికారులు,జిల్లా సలహాదారులు,జిల్లా కమిటీ సభ్యులు, సన్మాన గ్రహితలతో పాటు అధిక సంఖ్యలో ఫోటో,వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయానికి మాజీ సర్పంచ్ రూ. 5116 ల విరాళం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ లోని మైసమ్మ దేవాలయానికి రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5116 లు విరాళం అందించారు. దేవా లయం 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పూజలు నిర్వహిం చారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానిం చారు. పూజారి సముద్రాల శ్రీనివాస చార్యులు ,సముద్రాల ఆదిత్య శ్రీరామ చార్యులు, పిట్టల శ్రీధరాచార్యులు హెూమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ సంఘం నాయకులు అల్వాల తిరుపతి, బనుక అంజి, బత్తిని ఐలయ్య, అల్వాల వెంకన్న, ఎండీ. గఫూర్, బత్తిని హరీష్, అలువాల సందీప్, బనుక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్లు అందజేత

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణంలోని వారాహి రెస్టారెంట్ అధినేత గుజ్జ విజయ్ రావు కుమారుడు గుజ్జ హద్యుత్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పేషంట్ల సౌకర్యార్థం బీపీ మిషన్లు అందజేసి ఉదారత చాటుకున్నారు. అనంతరం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం నిర్వహించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న గుజ్జ విజయ్ రావు తన కుమారుడీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్లు అందజేయడం పట్ల ఆస్పత్రి సూపరింటుండెంట్ డాక్టర్ రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్ర మంలో ఒజ్జ సతీష్ యాదవ్, చిట్టవేని సదయ్య, ఆశినేని సంతోష్, కార్తీక్. అజయ్, సాయి. శివ, రౌతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పనుల జాతర

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు కునారం గ్రామాల్లో శుక్రవారం మండల అభివృద్ధి అధికారి పూర్ణచందర్ రావు, మండల పరిషత్ అధికారి ఆరిఫ్ హుస్సేన్ వేరువేరుగా పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా 2025 అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాను సారము పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. శ్రీరాంపూర్, కూనారం గ్రామపంచాయతిల్లో గ్రామసభ నిర్వహించి గ్రామములో చేపట్టిన వివిధ అబివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం లో 100 రోజులు పూర్తి చేసిన ఉపాధి కూలి శ్రీ బుర్ర గట్టయ్య ,ఉపాధి హామీ వికలాంగుల కోట క్రింద జూపాక సతీష్ , గ్రామ పంచాయతి మల్టీ పర్పస్ వర్కర్ కందే మల్లయ్య లను శాలువాలతో సన్మానించారు. అలాగే ఉపాధి హామీ పథకం లో కొత్తగా చేపట్టబోయే ప నులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య నిర్మూలన, బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**




మాదక ద్రవ్యాల వినియోగం సామాజిక, మానసిక, శారీరక సమస్యలకు దారి తీస్తుందని మత్తుపదార్థాలు సమాజంలో వినాశకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కౌన్సిలర్ రేనుకుంట్ల.సతీష్ అన్నారు. రామగిరి మండలం లో గల ప్రగతి హై స్కూల్ లో మాదకద్రవ్య రహిత సమాజం కోసం నశాముక్త్ భారత్ చేపడుతున్న కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ యువత జీవితాన్ని నాశనం చేస్తాయని మత్తుకు బానిసలైతే నేరాలు, ఆకృత్యాలకు దారితీస్తాయని అన్నారు. బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేయాలనీ చెప్పడం జరిగింది అలాగే పిల్లలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్తు రహిత సమాజం కోసం పాటు పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, ఐసీపీఎస్ ఔట్ రీచ్ వర్కర్ శ్రవణ్, చైల్డ్ లైన్ సూపర్వైజర్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిలదీస్తే అక్రమ అరెస్టులు చేస్తున్నారు

**-బిజెపి మహిళామోర్చ నేత లావణ్యఅరుణ్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజాసమస్యలను గాలికొదిలేసిన తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు కష్టాలు పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని భారతీయ జనతా పార్టీ మహిళామోర్చ నేత సోమారపు లావణ్యఅరుణ్ ధ్వజమెత్తారు. బిజెపి రాష్ట్రశాఖ పిలుపుమేరకు సేవ్ తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న ఆమెను పోలీసులు శుక్రవారం ఉదయం గృహనిర్భందం చేశారు. ఈ సందర్భంగా లావణ్యఅరుణ్ మాట్లాడుతూ, గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా డ్రైనేజీ వ్యవస్థ నాశనం అయ్యిందని, నీటి ప్రాజెక్టుల్లాగా రోడ్డుపై మురుగునీరు పొంగిపొర్లుతున్నాయన్నారు. రహదారులపై గుంతలు ఏర్పడి, నిత్యం అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా రాష్ట్ర పాలకులు కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రజాహక్కులను దుర్వినియోగం చేయడం, ప్రజల అవసరాలు, సరైన ప్రణాళిక, అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన లేకపోవడం, సరైన సమయంలో నిధులను అందించకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. సమస్యలపై నిలదీస్తున్న బిజెపి నేతలను పోలీసువ్యవస్థను అడ్డుపెట్టుకొని అరెస్టులు చేసినంత మాత్రానా ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగని గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారని లావణ్యఅరుణ్ జోస్యం చెప్పారు.

# అత్యంత సుందరంగా మారిన మండల పరిషత్ కార్యాలయం

## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య జూలపల్లి**

గత పాలకుల హయాంలో పది సంవత్సరాలుగా కళావిహీనంగా ఉన్న మండల పరిషత్ కార్యాలయం నేడు అత్యంత సుందరంగా మారిందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గత మే నెలలో 8లక్షల డిఎంఎఫ్టి నిధులతో చేపట్టిన ఆధునీకీకరణ పనులు పూర్తికాగా శుక్రవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకుల హయాంలో కళావిహీనంగా ఉన్న మండల పరిషత్ కార్యాలయం సర్వాంగ సుందరంగా మారిందని అన్నారు.పైఅంతస్తులో పెండింగులో ఉన్న శౌచాలయాల మరమ్మత్తులకు, గ్రౌండ్ ఫ్లోరులో



పెండింగులో ఉన్న ఎంపీడీవో, ఎంపీపీ, కంప్యూటర్, సిబ్బంది గదులలో కూడా కొత్త టైల్స్ వేసి, ఆవరణలో సీసీ వేయుటకు కోసం మరో 10 లక్షల నిధులు మంజూరు అయ్యాయని టెండర్ పూర్తి అయిన తర్వాత పనులు ప్రారంభమైతాయని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని చెప్పారు.పల్లె పనుల జాతర సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిర్మించుకున్న పశువుల పాకలకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలోధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల రావు,కాంగ్రెస్ నాయకులు లోక జలపతి రెడ్డి, మెతుకు కాంతయ్య, ఈర్ల స్వామి,కూసుకుంట్ల రాంగోపాల్ రెడ్డి,పోట్టాల శంకర్, సిరికొండ కొమురయ్య, కొమ్మ పోచాలు, బండి స్వామి, గడ్డం కిష్టారెడ్డి,ఎంపీడీవో పద్మజ, హౌసింగ్ పీడీ రాజేశ్వరరావు,ఏఈ నవ్య, పంచాయతీ రాజ్ డిఈ రాజమౌళి,ఏఈ రాజశేఖర్,ఎంపీఓ శేషయ్య సూరి, ఏపి ఎం సదానందం,టిఏ బూరుగు శ్రీకర్,ఐకెపి ఎపిఎం సుధాకర్,సిసి జ్యోతి, వివోఏలు మాధవి,స్రవంతి,సల్మా, లబ్ధిదారులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన ప్రతిపాదనలు మూడు రోజులలో అందించాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన ప్రతి పాదనలు మూడు రోజులలో అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 ప్రతిపాదనలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీ పరిధిలో క్లస్టర్ వాటర్ షెడ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం క్రైటిరియా, వేయిటేజ్ ఎంపిక చేయాలని అన్నారు.ప్రతి నీటి చుక్కను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ పంట పోలాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం హర్ కేత్ కో పానీ నినాదంతో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 పథకం ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామాల్లో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 క్రింద నూతన ప్రతిపాద నలు శాఖల వారీగా 3 రోజులలో తయారు చేసి డి.ఆర్.డి.ఏకు అందించాలని కలెక్టర్ ఆదే శించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, సిపిఓ మల్లేశం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫజలి బేగం, జిల్లా హార్టికల్చర్ అధికారి లత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

## - పెద్దపల్లి డిసిపి కరుణాకర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజలంతా ఐక్యత, సోదరా భావంతో శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంబి గార్డెన్ లో అన్ని వర్గాల మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా భక్తి భావంతో నిర్వహించుకోవాలని అన్నారు. వినాయక మండప నిర్వహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. విగ్రహ ప్రతిష్టాపనకు ఆన్లైన్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. మండపాలలో నాణ్యమైన విద్యుత్ పరికరాలను ఉపయోగించాలని, ట్రాఫిక్ కు ఇబ్బంది తలెత్తలా రోడ్లపై మండపాలను ఏర్పాటు చేయకూడదని అన్నారు. అధిక శబ్దం వచ్చే సౌండ్ సిస్టం, డీజే లను పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ నిర్వాహకులు బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనం రోజు పోలీసుల ఇచ్చే సూచనలను తప్పకుండా పాటించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గంగయ్య, ఏసిపి గజ్జి కృష్ణ, సీఐలు ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎస్ఐలు లక్ష్మణరావు, మల్లేష్, స్వామి, శ్రావణ్ కుమార్, సత్యనారాయణ, రమేష్, సనత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎన్పీడీసీఎల్ డి ఇ తిరుపతి,డిఎల్పిఓ వేణుగోపాల్, ఫైర్ ఆఫీసర్ అనిల్ కుమార్, చిలారపు పర్వతాలు, కావేటి రాజగోపాల్, మస్రత్, రాజం మహంత, అజీజ్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల పోస్ట్ కార్డుల ఉద్యమం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా హెడ్ పోస్టాఫీసులో రాహుల్ గాంధీ కి తెలిసేవిదంగా పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర సాదన ఉద్యమ కారుల త్యగఫలం వలన తెలంగాణ ప్రచారంలో ఇచ్చిన మెనిపెస్టోలో పెట్టిన హమీలను నెరవేర్చుకునేందుకు తెలంగాణ రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ.శ్రీనివాస్ పిలుపు మేరకు చైర్మన్ జవ్వాజి శంకర్ నాయకత్వాన పోస్టుకార్డుల ఉద్యమ కార్యక్రమము ఈ నెల 20 నుండి 31 వరకు పోస్ట్ బాక్షులో పోస్టుకార్డుల ఉధ్యమ కార్యక్రమం చేయడం జరుగుతుంది అని వారు తెలిపారు. అలాగే జారండ్ రాష్టంలో ఉద్యమ కారులకు ఇచ్చే విదంగా తెలంగాణలో ఉద్యమ కారులకు కూడా ఇవ్వాలాని జవ్వాజి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాగుల రాజు, ఉపధ్యక్షులు తన్నీర్ సత్యం రావు, సదాచారీ, అరుముల్ల ఉమేందర్ ఆర్గనైజ్ సెక్రటరీ, కొండ్రా ప్రేమ్ కుమార్ నియోజక వర్గ కన్వీనర్, చైన్ తిరుపతి, జాడి విజయ, ముద్దం మణెమ్మ, తరాల విజయ, గాలిపెల్లి సత్తావ్వ, శిరవేణి మల్లేశం, శ్రీచా రాజయ్య, దొనకొండ లక్ష్మి, మరియమ్మ, పెద్ద లక్ష్మి చిన్న లక్ష్మి, జాముని తదితరులు పాల్గొన్నారు.

# కోటి నవదుర్గ దేవాలయ నూతన అధ్యక్షునిగా జిల్లా ధనుంజయ్

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయ నూతన కమిటీ నీ నియమించడం జరిగింది.పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ అధ్యక్షతన ఆలయ నూతన చైర్మన్‌గా జిల్లా ధనుంజయనీ నియమించడం జరిగింది.డైరెక్టర్లుగా అందే రాజేంద్రప్రసాద్ ఆడేపు నరేష్,అందే సురేష్,కటకం రవికుమార్,రుద్ర సురేష్‌లను నియమించడం జరిగింది. ఆలయ చైర్మన్ జిల్లా ధనంజయ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతను ఆలయ అభివృద్ధి కోసం పాటుపడతానని ఆలయంలో జరిగే పండగలు,ఉత్సవాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఆలయ కమిటీ సహకారంతో ఘనంగా నిర్వహిస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన కుల పెద్దలకు శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, ఉపాధ్యక్షులు కట్కం వినయ్, సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి, కోశాధికారి అందే రాజకుమార్ కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రామచందర్,అంగరి రామకృష్ణ,చెన్న శ్రీనివాస్, నల్ల ప్రశాంత్, పడాల గణేష్,గాజుల మధు పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్,ఉపాధ్యక్షులు బండి సురేష్,సహాయ కార్యదర్శి రాడం మహేందర్, కోశాధికారి రుద్ర విఘ్నేష్ కార్యవర్గ సభ్యులు గాజంగి మనిష్,కస్తూరి కళాధర్,కటకం శివకుమార్,బైరి ఆనంద్,బాసని రాజు దైవశెట్టిలు అల్లే లక్ష్మీనారాయణ,అంగరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల కు భూమి పూజ చేసిన ఎంపీడీవో

**సూర్య కోరుట్ల రూరల్**



ఐలాపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామి పనుల జాతర సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వోదెల రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డితో కలిసి డ్రైనేజి చివరన కమ్యూనిటీ ఇంకుడు గుంతలు ప్రారంభించారు.పనుల జాతర 2025 సందర్భంగా గ్రామ సభలో వ్యక్తిగత పనులకు సంబంధించి లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగింది. గ్రామ ప్రజలందరి సమక్షంలో ఎంపీడీఓ, మల్టీ పర్పస్ వర్కర్లు అయినటువంటి కొంతం రాజాం, మోర్తాటి పెద్దులు, బొల్లె గంగాధర్‌లను హరిత హారం పనులకు సంబంధించి గుర్రం సత్తమ్మను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి గారు, ఫాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి ఆర్ ఆర్, ఏఈ సుచరిత్, గ్రామ ప్రధాన కార్యదర్శి పాతర్ల నవీన్ కుమార్, ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల మల్లికార్జున్‌కి సన్మానం

**సూర్య కోరుట్ల టౌన్**



వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన ఆకుల మల్లికార్జున్‌ను మున్నూరు కాపు కులబంధావులు ఘనంగా సన్మానించారు. కోరుట్ల పట్టణంలో శుక్రవారం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఈ సన్మాన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘ ఉపాధ్యక్షులు బండారి శంకర్, జిల్లా రైతు అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, శ్రీసాయి మున్నూరుకాపు సంఘ అధ్యక్షులు సుతారి నరేష్, హనుమాన్ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు శ్రీరాముల ప్రదీప్, శ్రీరామ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు నీలి శ్రీనివాస్,మార్కెట్ డైరెక్టర్ శ్రీరాముల అమరేందర్,రైతులు జాప భూమారెడ్డి ,నీలి చిన్న వెంకటి, పుప్పాల శేఖర్, పుప్పాల భాస్కర్, గోపు రమేష్, జాప వేణు, ఎం.రాజన్న, ఎం గంగరాజం,డాక్టర్ రమేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# క్షత్రియ సమాజ్ సంఘం నూతన కార్యవర్గానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ ఆత్మీయ సన్మానం

**సూర్య కోరుట్ల టౌన్**



సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ (పట్కారి) సంఘం ఇటీవల నూతన కార్యవర్గం ఎన్నికై ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దొండి నందులాల్, ప్రధాన కార్యదర్శి శికారి గోపికృష్ణ,కోశాధికారి జమన్ జ్యోతి రాజేంద్ర ప్రసాద్ కార్యవర్గానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శుక్రవారం ఎస్.ఎస్.కె భవనంలో సురభి నవీన్ కుమార్ నూతనంగా ఎన్నికైన సభ్యులకు శాలువాలతో ఆత్మీయ సన్మానం చేసి అభినందనలు తెలిపారు.సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి క్షత్రియ సమాజ్ ఉన్నతికి తన పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం,న్యాయవాది బోయిని సత్యం,మహేష్,నాగరాజు కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ సర్...

# పీ.ఆర్.పీ ఇప్పించండని అధికారుల వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి డైరెక్టర్(ఈ & ఎం) డి.సత్యనారాయణరావు కు శుక్రవారం పీ.ఆర్.పీ ఇప్పించండని అధికారులు వినతి పత్రం ఇచ్చారు. జీడీకే-11 ఏ గనిలో ఆయన పర్యటించారు. తమకు రావాల్సిన హక్కును హరించకుండా యజమాన్యం మాకు మా నిధులు వచ్చేలా చేయాలని వారు డైరెక్టర్‌ను కోరారు. తన వంతుగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# "పండగ వాతావరణం"లో "పనుల జాతర"

## - చొప్పదండిలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

## - పూల వర్షంతో ఎమ్మెల్యే సత్యంకు మహిళల ఘన స్వాగతం

**సూర్య రామడుగు**

చొప్పదండి నియోజకవర్గంలో పనుల జాతర కార్యక్రమాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పండగ వాతావరణం లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలో రెండు అంగన్వాడి సెంటర్‌లు, పశువుల పాక, పౌల్ట్రీ ఫామ్, వెలిచాలలో సిసి రోడ్లను ఈజీఎస్ పథకం ద్వారా






చేపట్టిన పనుల జాతర కార్యక్రమాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సత్యం చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలం ఘర్షకుర్తి, బోయిన్పల్లి మండల కేంద్రంతో స్తంభంపల్లి, కోడిమ్యాల మండలం చెప్యాల, అప్పారావుపేట, మల్యాల మండలం గొర్రె గుండం, రాంపూర్, నూక పల్లి గ్రామాలలో ఈజీఎస్ పథకం కింద మంజూరు చేసిన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ తానాజీ వాకడే, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్, గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల, తిరుపతి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పిండి సత్యం, బీసీ సెల్ జిల్లా చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ కోల రమేష్, పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎండి రసూల్, డిఆర్‌డిఓ శ్రీధర్, ఎంపీడీవో, తాసిల్దార్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, మహి ళలు, యువకులు పాల్గొన్నారు.

## క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ (CEA) ఇంప్లిమెంటేషన్‌లో చిన్న ఆసుపత్రులకు మినహాయింపు కోరిన హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (HRDA)

**సూర్య కరీంనగర్**

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం నుంచి 20 లేదా అంతకంటే తక్కువ పడకలు గల చిన్న ఆసుపత్రులకు మినహాయింపు ఇవ్వాలని హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (HRDA) కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిని అధికారికంగా అభ్యర్థించింది.ఒక లేఖలో, గ్రామీణ ఆరోగ్య సంరక్షణకు ఈ ఆసుపత్రులు చాలా కీలకమని, అయితే చట్టంలోని నిబంధనలు, అధిక ఖర్చుల కారణంగా అవి మూతపడే ప్రమాదంలో ఉన్నా యని HRDA పేర్కొంది. బీహార్, హర్యా నా, పంజాబ్ రాష్ట్రాలలో 40 లేదా 50 పడకల ఆసుపత్రులకు మినహాయింపులు ఇచ్చిన ఉదాహరణలను ఈ అసోసియేషన్ ప్రస్తావించింది.ఈ చిన్న ఆరోగ్య సంరక్షణ కేంద్రాలకు పూర్తి మినహాయింపు ఇవ్వాలని లేదా 3-5 సంవత్సరాల చెల్లుబాటుతో సరళీకృత, ఫాస్ట్-ట్రాక్ సింగిల్-విండో రిజి స్ట్రేషన్ ప్రక్రియను అమలు చేయాలని HRDA ప్రతిపాదించింది. ప్రజలకు నిరంతర ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉండేలా ఈ చర్యలు తప్పనిసరి అని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డా. బండారి రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు డా. పి.గౌతమ్, ప్రధాన కార్యదర్శి డా.జి.ఎస్. శరణ్ తెలిపారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**సూర్య కరీంనగర్**



జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ రాజన్న జిల్లా అధ్వర్యంలో ఈ నెల 21 వ తేదీన నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలలో స్థానిక కొత్తపల్లి మండలం పద్మ నగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మొగుళ్ళ జయంత్ అండర్-16 జూనియర్స్ విభాగంలో 600మీటర్స్ పరుగు పందెంలో జిల్లాస్థాయిలో అత్యధిక ప్రతిభ కనబరిచి బంగారు పథకం సాధించి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల డైరెక్టర్ కె.హన్మంతరావు తెలిపారు. ఈ నెల 30, 31వ తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరు యూనివర్సిటీలో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్-16 జూనియర్స్ విభాగంలో 600మీటర్స్ పరుగు పందెంలో జయంత్ పాల్గొననున్నాడు. ఈ పోటీలకు ఎంపికైన జయంత్‌ను పాఠశాల చైర్మన్ డా.ఈ.ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, టి.యస్.వి.రమణ, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత,వ్యాయామ ఉపాధ్యాయుడు యస్.రాజు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా కేసులో నలుగురిని బైండ్‌ఓవర్

**సూర్య కరీంనగర్**




గత రెండు రోజుల క్రితం ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నలుగురు వ్యక్తులు తడకపెల్లి క్రాంతి (శనిగరం గ్రామం, కోహెడ మండలం, సిద్దిపేట జిల్లా, ప్రస్తుత నివాసం: కిసాన్ నగర్, కరీంనగర్), పల్లపు కనుకయ్య (జగదేవిపేట, వెల్గటూర్ మండలం, ప్రస్తుత నివాసం: సుభాష్ నగర్, కరీంనగర్), నేరెళ్ల శ్రీనివాస్ (బొమ్మకల్ గ్రామం), చిగిరి సుధాకర్ (నారాయణరావుపల్లి గ్రామం, సుల్తానాబాద్ మండల్, పెద్దపల్లి జిల్లా) లను తహసీల్దార్ కరీంనగర్ రూరల్ ముందు హాజరుపరిచి, భవిష్యత్తులో ఎలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకూడదని షరతుపై బైండ్‌ఓవర్ చేశామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి తెలిపారు.

## వివేకానంద విద్యానికేతన్‌లో వేదం(భైంసా) పాఠశాల విద్యార్థులకు ఎన్రిచ్ మెంట్ ప్రోగ్రాం

**సూర్య కరీంనగర్**



స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యా నికేతన్ విద్యా సంస్థలు విద్యార్థుల కోసం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పాఠశాలలో మూడు రోజుల పాటు భైంసా పట్టణానికి చెందిన వేదం పాఠశాల 8, 9వ తరగతి విద్యార్థులు వివేకానంద పాఠశాలను సందర్శించి మూడు రోజులపాటు ఇక్కడ తరగతులకు హాజరు కావడం, ఇక్కడి బోధనా విధానము, పద్ధతులు విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మమేకమవడం , నూతన పరిస్థితులను ఆకళింపు చేసుకోవడం ద్వారా విద్యార్థులు స్వయం సమృద్ధి పొందారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎన్రిచ్ మెంట్ ప్రోగ్రాం ను ఉద్దేశించి విద్యాసంస్థల చైర్మన్ కొమరయ్య సొగాని మాట్లాడుతూ ఒక ప్రాంత విద్యార్థులు మరొక ప్రాంతానికి వచ్చి నూతన పరిస్థితులలో సర్దుబాటు, పాఠశాల బోధనా విద్యా కార్యక్రమాలు నేర్చుకోవడం, చిన్నారులకు గొప్ప మనోధైర్యం, ఆత్మవిశ్వాసం కలుగుతుందని తద్వారా చిన్నారుల్లో విద్యా ప్రగతి మరింత మెరుగుపడుతుందని, అలాగే విద్యార్థుల తరగతుల నిర్వహణను పరిశీలించి,వారితో ముచ్చటించారు. కార్యక్రమ రూపకల్పనలో ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏవో తుంగాని సంపత్, ఐఐటి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పిల్లలు పోషక ఆహారంపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలి

**సూర్య గంగాధర**



పిల్లల పోషక ఆహారంలో తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిడిపివో నరసింగరాణి అన్నారు. గంగాధర మండలం గట్టు బూత్కూరు అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు పోషకాహారం, ఆరోగ్యం, బాలామృతం గురించి వివరించారు. బరువు తక్కువ ఉన్న పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలను తప్పకుండా ఎన్ఆర్‌సికి పంపించాలని అన్నారు.గర్భవతులు, బాలింతలు పిల్లలు అందరూ తప్ప కుండా అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా గర్భవతులకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించినైనది, ఈ కార్యక్రమంలో సూపర్వైజ ర్ రేణుక, డాక్టర్ శిరీష, సెక్రటరీ పవన్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ నయీమ్,ఏఎన్ఎం రాజ్యలత, సఖి సెంటర్ పద్మావతి, డిహెచ్ఇడబ్ల్యు శైలజ, అంగన్వాడీ టీచర్లు అనంతలక్ష్మి, సరోజ, రజిత తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తిదారులకు ఉపకార వేతనాలు, ప్రోత్సాహకల అందజేత

**సూర్య తిమ్మాపూర్**



మన్నెంపల్లి గ్రామంలోని కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తి దారుల పిల్లలకు 9వ,10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 800 రూపాయల చొప్పున 9మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు(స్కాలర్షిప్స్),ముగ్గురు పాల ఉత్పత్తి దారుల దూడలకు ప్రోత్సాహక రూపాయల 500 చొప్పున సంఘ అధ్యక్షులు పోతు గంటి సంపత్ అధ్యక్షతన డైరీ మేనేజర్ సుధాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ సింగిరెడ్డి మల్లారెడ్డి, సెక్రటరీ గుంటి మధుకర్, పాలకవర్గ సభ్యులు అనగోని రాజయ్య, రావుల మల్లేశం,సానగొండ అనిల్, పాల ఉత్పత్తిదారులు జేజేల కొమురయ్య, నాంపల్లి జగన్, దరిపెల్లి శ్రీనివాస్, సుధాగోని శ్రీనివాస్, బూడిద సంపత్, అశోధ సతీష్, కొలిపాక శ్రీనివాస్, మాచర్ల పరిశురాములు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి తహసీల్దార్‌పై ఫిర్యాదు

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లి తహసీల్దార్ అవినీతిపమైన ప్రవర్తనతో పాటు ప్రజావాణి పిటిషన్‌పై అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. తహసీల్దార్ కోర్టు ఆదేశాల కాపీ ఇవ్వకుండా దురుసుగా మాట్లాడి, మద్యం గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి అజయ్, ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్లరాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థినికి నాట్య భారతి జాతీయ అవార్డు

**సూర్య కరీంనగర్**



అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని శాన్విక సాయి ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన నాట్య సింధూరం కార్యక్రమంలో ప్రతిభ కనబరచి నాట్య భారతి జాతీయ అవార్డు అందుకుంది. అవార్డుతో పాటు పతకం, సర్టిఫికేట్, ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో అల్ఫోర్స్ సంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## కాంట్రాక్టర్ల బిల్లుల పరిష్కారానికి కృషి చేస్తా

**- వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్**



మున్సిపల్ కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులను కలసిన ఆయన, బిల్లుల సమస్య పరిష్కారం అభివృద్ధి పనులకు అవసరమని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల బాధలు తనకు తెలుసని, వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెడతానని హామీ ఇచ్చారు.

## బీసీ రిజర్వేషన్లు 42% అమలు చేయాలంటూ వినతి

**సూర్య కరీంనగర్**

బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్‌ను కలిసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేష న్లు అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రిజర్వేషన్లు అమలవుతాయని రుద్ర సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.శి.పెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, మియాపూర్ రవీంద్ర చారి, మహేష్, రాజు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం లభిస్తుందనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలో నాంపల్లిలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేములవాడ అర్బన్ మండల స్థాయి ఆటల పోటీల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతు క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుందని



అన్నారు. యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రూపొందించిన ప్రణాళికలను పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వ్యక్తులను కౌన్సెలింగ్ ద్వారా మార్చే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2036 ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించాలని, ఎలక్షన్ కు ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసీ తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మన ప్రాంతం నుండి మొన్నటి రోజున 5 విద్యార్థులు క్రీడా పాఠశాలకు ఎంపిక అయ్యారని పేర్కొన్నారు. వేములవాడ ప్రాంతంలో మినీ స్టేడియం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, మర్రిపల్లి ప్రాంతంలో ఐదు ఎకరాల స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం - ఊరూరా పనుల జాతర

## - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ప్రజా సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు తెలిపారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో రూ 55 లక్షలు, రాగినేడులో రూ.70 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పనులు ప్రారంభించారు. రెండు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సగర్వంగా చాటి చెప్పారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ 21 వేల కోట్లు



రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తామని పేర్కొన్నారు. యాసంగిలో 9 రోజుల్లో రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించి రికార్డు సృష్టించామని తెలిపారు. రైతులను రాజులను చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 వంట గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజి రుణాలు ఇవ్వడంతో పాటు, ఉచిత భీమా సౌకర్యం కల్పించామని తెలిపారు. జిల్లాలో 9 సంఘ సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున రూ. 90 లక్షలు భీమా సొమ్ము చెల్లించాలని, మరో 50 మందికిపైగా మహిళలకు రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ చేశామన్నారు. బ్రాహ్మణపల్లిలో మహిళా సంఘం భవన నిర్మాణం, స్మశాన వాటిక, నల్లపోశమ్మ దేవాలయం వరకు సీసీ రోడ్డు, బ్రాహ్మణపల్లి నుండి అందుగులపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన అందరికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజ మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు ఝాన్సీ, సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం సహకారంతో రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాలకు

## - అభివృద్ధికి అందరూ సహకారం అందించాలి - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పనిచేసి,జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని,రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు తీసుకురావడం జరిగిందనీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలంలోనీ ఆలూరు, వీరాపూర్,ధర్మాజీ పెట్,తాట్లవాయి, కట్కా పూర్, దావన్ పల్లి,వస్తాపూర్, చింతలూరు, బోర్నపల్లి గ్రామాల్లో రూ.1కోటి 30 లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులకు జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ శంకుస్థాపన చేసారు.రాయికల్ మండలం ధర్మాజి పెట్ గ్రామంలో మ్యాకల సరస్వతి రాజిరెడ్డి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులను పరిశీలించారు. వస్తాపూర్ గ్రామానికి చెందిన రామావత్ లత మోతీలాల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరం బోర్నపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దావకానాను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మంజూరైన లబ్ధిదారులు కుంటాల ప్రమీల,జంగిలి సునీత,జింక సత్తవ్వల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసారు.గ్రామంలో డా.బి అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితమని,అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అన్నారు.అభివృద్ధికి అందరూ సహకారం అందించాలనీ,రాజకీయాలకు అతీతంగా నియోజక వర్గాన్నీ అభివృద్ధి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో అత్యధిక పల్లె దవాఖానలు జగిత్యాలకు 14 మంజూరు కాగా,రాయికల్‌కు 6 పల్లె దవాఖానలు మంజూరు చేయటం జరిగిందన్నారు. మెడికల్ హబ్‌గా జగిత్యాలను తీర్చిదిద్దడానికి 203 కోట్లతో నూతన ఆసుపత్రి కూడా మంజూరు అయినదన్నారు.అత్యధిక ఇందిరమ్మ ఇండ్లను జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు చేయటం జరిగిందనీ, ఉచిత బస్, కరెంట్, సన్న



బియ్యం, రైతు భరోసా, రుణ మాఫీ పంపిణీ చేస్తూ అనేక సంక్షే మ పథకాలను దేశంలో ఎక్కడాలేని విధంగా అమలు చేస్తున్నా మని అన్నారు. సన్న బియ్యం పంపిణీతో నిజమై న ఆహార భద్రత పేదలు పొందుతున్నారు అని అన్నారు.బోర్న పల్లి బ్రిడ్జి పూర్తి చేయటంతో నేడు కడెం జగిత్యాల కు దూరం తగ్గిందనీ,ప్రజలకు గ్రామానికి బస్సు సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. జగిత్యాల రాయికల్ పట్టణానికి అత్యధిక నిధులు మంజూరు చేయటం జరిగిందనీ,ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి,దిటి రాజిరెడ్డి,డిప్యూటీ డీఎం. హెచ్.ఓ శ్రీనివాస్,ఎంపీడీవో చిరంజీవి, ఎంపీఓ సుష్మ, ఏఈ ప్రసాద్,నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్రావు, గన్నెరాజిరెడ్డి, ముకీద్, సురేందర్ నాయక్,అనుపురం శ్రీనివాస్, తిరుపతి గౌడ్,శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ రావు,మల్లయ్య, పాదం లత రాజు,సురేందర్ రెడ్డి,స్నేహలత హరీష్,వెంకటేష్,శ్రీనివాస్,మల్లేశం, రాజమౌళి, రవి,ముజాహిద్,పెంద్రం కవిత శ్రీనివాస్, బీర్స, రామస్వామి,కిషన్ రావు,ప్రవీణ్ రావు, రాజన్న, రామ్ రెడ్డి,రాజశేఖర్,వెంకటేశ్వర రావు, రామచంద్రరావు,మల్లయ్య,రాజి రెడ్డి అధికారులు, నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన భారీ వృక్షం తొలగింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**





సెంటినరీ కాలనీ లోని టి2-105 క్వార్టర్ లైన్ లో కూలిపోవడానికి సిద్ధంగా భారీ వృక్షంను శుక్రవారం తొలగించారు. ఈ నెల 21వ తేదీన సింగరేణి క్వార్టర్‌లలో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న వృక్షం అని సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు ఆదేశాలతో సివిల్ డిజిఎం బి.రాజేంద్రప్రసాద్ సూచనతో కాలనీ సూపెర్వైజర్లు బెల్లం శ్రీనివాస్, ఎండి.యాకుబ్ పాషా ల ఆధ్వర్యంలో సిబ్బందిచే ప్రమాదకరమైన చెట్టును తొలగించారు.

# ఎరువుల విక్రయ కేంద్రాన్ని, గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్**



దుర్షేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని ఎరువుల విక్రయ కేంద్రాన్ని, గోదామును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. గోదాములో నిలువలను, విక్రయ కేంద్రం స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. రిజిస్టర్‌లో రైతువారీగా అమ్మకాలు నమోదు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విస్తీర్ణం ఆధారంగా రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని, ప్రతి ఏ.ఈ.ఓ తప్పనిసరిగా విక్రయాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రైవేటు డీలర్ల దగ్గర ఉన్న ఎరువుల నిల్వలను ఏ.ఈ.ఓలు పరిశీలించి రైతులకు ఇప్పించాలని అన్నారు. అనంతరం సంఘ భవనం ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, దుర్షేడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ తోట తిరుపతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడిఏ రణధీర్,ఏంఏవోలు సత్యం,పైడితల్లి పాల్గొన్నారు.

# ప్రజలకు భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

## - కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు, తెలంగాణలోని మేడ్చల్‌కు చెందిన 99వ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (RAF) బెటాలియన్‌తో కలిసి, కమిషనరేట్ పరిధిలోని మతపరంగా సున్నితమైన ప్రాంతాల్లో శుక్రవారంనాడు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ప్రధానంగా ప్రజలకు భరోసా కల్పించడం, భవిష్యత్తులో శాంతి భద్రతలను పెంపొందించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చేసే అవాంఛనీయ సంఘటనలను నివారించడం “RAF సిబ్బందికి ఆ ప్రాంతాలపై అవగాహన పెంచడం అని పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ సందర్భంగా RAF, పోలీస్, స్పెషల్ యాక్షన్ టీమ్ (SAT) సిబ్బందితో కలిసి కమీషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై కరీంనగర్ బస్టాండ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్,కమాన్, రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా, శాస్త్రి రోడ్,టవర్ సర్కిల్, రాజీవ్ చౌక్, గాంధీరోడ్డు, మంచిర్యాల చౌరస్తా, కోర్ట్ చౌరస్తా, తెలంగాణ చౌక్, చివరగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు గస్తీ నిర్వహించడంతో పాటు బహిరంగ ప్రదేశాలను సందర్శించారని తెలిపారు. అంతేకాకుండా స్థానిక పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు, పౌర సమాజ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారు. భవిష్యత్తులో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కోవడానికి మాక్ డ్రిల్స్ నిర్వహించారు.

# ఆల్ఫోర్స్ జీనియస్‌లో ఘనంగా రెడ్ డే

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో శుక్రవారం కిండర్ గార్టెన్‌లో రెడ్ డేని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కిండర్ గార్టెన్ పిల్లలతో రెడ్ డే జరుపుకోవడం సంతోషాన్ని ఇచ్చిందని, చిన్నారులను ఎంతో అందంగా తయారుచేసి పాఠశాలకు పంపించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం పాఠశాలకు హాజరైన కిండర్ గార్టెన్ తల్లిదండ్రులకు ఫన్ గేమ్స్ లో భాగంగా టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్, బాల్ పికింగ్, డాన్స్ కాంపిటీషన్ నిర్వహించారు. అదే విధంగా చిన్నపిల్లల ర్యాంప్ వాక్ అందరిని అలరించింది. తదనంతరం ఫన్ గేమ్స్ లలో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులను అందజే శారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

## - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు

**సూర్య ఎలిగేడు**

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే నిరుపేద ప్రజలందరికీ ఇందిరమ్మ గృహాలు అందుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. ఎలిగేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ మోడల్ హౌస్ ను స్థానికనాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన శాసన సభ్యులు శచింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ. పదేళ్లుగా పేదలందరు ఇల్లు కట్టుకోవాలని ఎదురు చూస్తున్న తరుణంలో ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మాట ఇచ్చి, ఇచ్చిన మాట తప్పకుండా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.



పెద్దపల్లి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు ఇప్పటివరకు 2800 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మిగితా 700 ఇండ్లను వారం రోజుల్లో మంజూరు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే ఈ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక సుమారు 10 సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి అన్నారు. గత బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు విచ్చలవిడిగా కరెంటు బిల్లులు వెయ్యడంతో పాటు నిరుపేదలు బిల్లులు కట్టకుంటే వారు మీద కూడా కేసులు నమోదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 10 పథకాలను అందించి అమలు చేస్తుందని తెలిపారు. చివరి భూముల వరకు సాగునీరు అందించి పండించిన పంటను పకడ్బందీగా కొనుగోలు చేసి రైతులకు రు 500 బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎంపీడీఓ భాస్కర్, పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, %ఖువ% నవ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమా రాజేశ్వర్ రెడ్డి, నాయకులు అర్షణపల్లి వెంకటేశ్వర రావు, బూర్ల సత్తన్న, తాటిపల్లి రమేష్,,కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం, పాడి రంగాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

## - కోనరావుపేట మండలంలో పాడి గేదెలను పంపిణీ చేసిన ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**

వ్యవసాయం,పాడి రంగాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్‌లో శుక్రవారం జరిగిన పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధ్యానం ఇస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రతి గ్రామంలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నామని, లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున యూనిట్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. చేపల, కోళ్ల పెంపకం కూడా గ్రామీణ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.అనంతరం





గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పేదల కోసం సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని తెలిపారు. మొట్టమొదటి గృహప్రవేశం ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోనే మొట్టమొదటి గృహప్రవేశం కోనరావుపేట మండలం కొలనూర్ గొల్లపల్లె జరిగినట్లు తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించడం జరిగిందన్నారు. పది సంవత్సరాల నుండి ఎదిరి చూస్తున్న రేషన్ కార్డులను ప్రజాప్రభుత్వం లో మంజూరు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నం బియ్యం సరఫరా చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమానికి నిదర్శనమని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపిడివో శంకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్,మండల పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, సాహితీరావు, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, ప్రభాకర్ రెడ్డి, నాగ భూషణం, ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాలో ప్రభుత్వాలు విఫలం

**సూర్య, వీణవంక**





యూరియా సరఫరా చేయడంలో కేంద్ర మంత్రులు, బిజెపి ప్రభుత్వం విఫలమైందని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సుంకరి సంపత్ తెలిపారు. తెలంగాణకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్న కేంద్ర మంత్రులు పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ...బిజెపి మంత్రుల నిర్లక్ష్యం కారణంగా రైతంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామీణ ప్రాంతాలలో, సొసైటీలలో రైతులు లైన్లు కడుతూ వేసుకున్న పంట ఎక్కడ పాడైపోతుందోనని తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి మంత్రివర్గంలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు..? బండి సంజయ్ కి తెలంగాణ రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులు కనబడడం లేదా అని అన్నారు. రాష్ట్రానికి రావలసిన కోటా ప్రకారం యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం తెలంగాణకు ఇంకా రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సిందని, దాన్ని అందించడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లనే రైతంగం ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా రైతన్నకి సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులందరిని ఐక్యం చేసి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్, మంత్రి రవి, కీర్తి శివ, రమేష్, నాగరాజు, కొమురయ్య, రాజు, రాజేష్, ఓదేలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌లో కల్తీ జరుగుతుందని అధికారులకు ఫిర్యాదు

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలోని ఓ ప్రైవేటు పెట్రోల్ బంకు లో కల్తీ జరుగుతున్నట్లు మైతాపూర్ గ్రామానికి చెందిన మ్యాధరి మల్లయ్య అనే బాధిత వ్యక్తి జిల్లా కలెక్టర్ కు,స్థానిక తహసిల్దార్,పోలీస్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.బాధిత వ్యక్తి వివరాల ప్రకారం తన స్వంత ద్విచక్ర వాహనం సిటి.100 బండిలో గురువారం 100 రూపాయలు పెట్రోల్ పోయించుకోవడం జరిగిందని, అది రెండు రోజులుగా స్టార్ట్ కావడం లేదని,దీంతో బైక్ మెకానిక్ వద్దకు తీసుకెళ్లగా,పెట్రోల్ లో నీరు కలిసి నట్లు తెలపడంతో ఆశ్చర్యపోయానని,ఇదే విషయమై బంకు నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లగా తమకేమీ పట్టనట్లు వ్యవహరించారని బాధిత వ్యక్తి వాపోయాడు.



తనతోపాటు తన గ్రామానికి చెందిన మరో ఇద్దరు ద్విచక్ర వాహనాల్లో సైతం పెట్రోలు లో నీరు కలిసినట్లు తెలపడంతో ఇట్టి బంకుపై చర్యలు తీసుకోవాలని, బాధిత వ్యక్తులకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక తహసిల్దార్, పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని,అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశానని బాధిత వ్యక్తి మల్లయ్య తెలిపారు. సంబంధిత ఉన్నత అధికారులు ఇట్టి విషయంపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధిత వ్యక్తి కోరారు.

# పనుల జాతర పనులు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం హుజురాబాద్ మండ లం కందుగుల గ్రామంలో పనుల జాతర ప్రారంభమైంది. హుజురాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో పనుల జాతరలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు కాబడిన పనులు పశువుల పాకలు, గొర్రెలు, మేకల షెడ్లు, కోళ్ల ఫామ్ లు, నాడెపు కంపోస్టులు, ఇంకుడు గుంతలు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, ఎంపిడివో తూర్పాటి సునీత, ఎంపిఓ సతీష్ కుమార్, ఏఈ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కావ్య, ఉపాధి హామీ అధికారులు ఏపివో చంద్రశేఖర్, సాంకేతిక సహాయకులు రాజేందర్, రమ, పలువురు అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# బావిలో పడి వ్యక్తి మృతి

**సూర్య, వీణవంక**

ఓ వ్యక్తి బావిలో పడి మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన కల్లేపల్లి రమేష్ (43) అనే వ్యక్తి బావిలో పడి మృతి చెందగా మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలానికి చెందిన ఇద్దరు టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తనుగుల పాక్స్ చైర్మన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు, బిజిగిరి షరీఫ్ మాజీ సర్పంచ్ యుగంధర్ రెడ్డి లకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు, ప్రణవ్ నాయకత్వాన్ని బలపరించేందుకు పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ బాబుతో పాటు మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, వీణవంక**

11 కెవి కనపర్తి ఫీడర్ విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా, చెట్టు కొమ్మలు తొలగించడం కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుండి 3.30 గంటల వరకు వీణవంక మండలం కనపర్తి గ్రామంలో వ్యవసాయ బావులకు కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించగలరని కోరారు.

# ఎలిగేడులో బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య ఎలిగేడు**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చంద్ర రావు ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ లోని సచివాలయం ముట్టడికి తరలి బిజెపి నాయకులను ఎలిగేడు పోలీస్ లు ముందస్తు అరెస్ట్ చేశారు. వారిలో బిజెపి జిల్లా నాయకుడు గర్రెపల్లి నారాయణ స్వామి, మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి నాయకులు రాయపాక మనోహర్, అడ్డగుంట తిరుపతి, వేణుగోపాల్ రెడ్డి, అంజయ్య, అమరగండ గంగయ్య, అసంపల్లి రవి, పర్శరాం గౌడ్, తిరుపతి, శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.




# మున్నూరు కాపులు నాయకమ్మ తల్లికి మంగళ హారతులు

## - ముఖ్య అతిథిగా హాజరైన మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలోని మున్నూరు కాపుల కులదైవమైన నాయకమ్మకు శ్రావణ చివరి శుక్రవారం మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో మంగళ హారతులు,ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మున్నూరు కాపులంటేనే పలువురికి ఆదర్శమని అన్నారు. మున్నూరు కాపులు అంటేనే రైతులని రైతులంటేనే మున్నూరు కాపులని కష్టపడి వ్యవసాయం చేస్తూ నలుగురికి అన్నం పెట్టే వారు నలుగురిని కలుపుకుని పోయేవారు అవుతున్నారన్నారు. నాయకమ్మ తల్లి మున్నూరు కాపులతో పాటు అందరిని చల్లంగా చూడాలని ఆయన వేడుకున్నారు.మున్నూరు కాపు కుల సంఘాలకు చెందిన మహిళలు సామూహికంగా వారి వారి



ఇండ్ల నుండి నాయకమ్మ గుడికి వచ్చి కొబ్బరి కాయలు కొట్టి మంగళ హారతులతో నాయకమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించుకున్నారు. కుల సంఘాలకు చెందిన మహిళలు పురుషులు సామూహికంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంభీరావుపేట మాజీ జెడ్పిటిసి కోమిరిశెట్టి విజయ లక్ష్మణ్ ,జిల్లా ప్రచార కార్యదర్శులు బండారి బాల్రెడ్డి, ఇప్ప పూల లక్ష్మణ్, రాష్ట్ర కమిటీ నాయకులు కూర సురేష్‌లు నాయకమ్మను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండల మున్నూరు కాపు అధ్యక్షులు బిక్షపతి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కూర సురేష్ గంభీరావుపేట మండల ప్రధాన కార్యదర్శి ఆయిలేని కిరణ్ బాబు, ప్రశాంత్, అడవయ్య, రాజు, మాజీ మండల అధ్యక్షులు, కొమ్మిశెట్టి లక్ష్మణ్, బోయిన గారి శీను, మాజీ జెడ్పిటిసి, కొమ్మిశెట్టి విజయ, రెండు సంఘాల అధ్యక్షులు మల్లేశం, ప్రధాన కార్యదర్శి, గంట శీను, మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య మునూరు కాపు సంఘం నుండి, అధ్యక్షులు, వదిన బోయిన గారి లింగం, మేకప్తి భాను, శంకరయ్య, బోయిన గారి శంకర్, నాంపల్లి, అక్క పెల్లి రవి, నాగరాజు, చిలక నందన్, వేషాల రామచంద్రం, రమేష్, పల్లె శ్రీనివాస్, సిరిపురం అంజయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## - చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

**సూర్య చందుర్తి**

ఈనెల 27 నుండి జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ఆదేశానుసారం శుక్రవారం రోజున చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల గణేష్ మండపాల మండలి నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై జె. రమేష్ లు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో ఏర్పాటు చేసే మండపాలు, గణేష్ ప్రతిమలు, వివరాలను పోలీస్ వెబ్ సైట్‌లో పొందుపరచాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఉత్సవాలను



జరుపుకోవాలని మండపాల వద్ద మద్యాన్ని సేవించడం గాని పేకాట ఆడటం గానీ గొడవలు పెట్టుకోవడం గాని చేయకూడదని ఈ సందర్భంగా సూచించారు. శబ్ద కాలుష్యం లేకుండా రెండు చిన్న బాక్సులనే మండపాల వద్ద ఉపయోగించి ప్రతిరోజు రాత్రి 10 గంటల వరకే సౌండ్ బాక్స్ శబ్దాలను నిలిపివేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా సూచుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. మండపాల వద్ద పోలీస్ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. నిమజ్జనం రోజు డీజే లకు అనుమతి లేదని ఆయా గ్రామాల వీధులలోని రోడ్లు గుంతలు లేకుండా గ్రామపంచాయతీ వారి సహకారంతో చూసుకోవాలని నిమజ్జనం రోజు అలాగే విగ్రహాలను తెచ్చే క్రమంలో పలు జాగ్రత్తలు పాటించాలని మండపాల వద్ద గ్రామాల వీధులలో నిమజ్జనం రోజు విద్యుత్ వైర్లు తగలకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. విద్యుత్ శాఖ అనుమతితోనే మండపాల వద్ద విద్యుత్ వినియోగించాలని అగ్ని ప్రమాదాల నివారణకు మండపాల వద్ద నీళ్ల తొట్టిలు ఇసుక బస్తాలు వంటి ముందు జాగ్రత్త చర్యగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల మండపాల మండలి నిర్వాహకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పకృతికి అనుకూలంగా జీవిస్తే,సహజంగా అన్ని అందిస్తుంది

## - మండల అటవీ శాఖ అధికారి భూమేష్

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో గంగాదేవి పార్కులో వన మహోత్సవంలో భాగంగా ప్రధానమంత్రి మోడీ పిలుపు మేరకు ఏక్ పేడ్ మా కే నామ్( తల్లి పేరు మీద ఒక చెట్టు) నాటడం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు చెట్ల గురించి అవగాహన కల్పించారు.అనంతరం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రాయికల్ అటవీ శాఖ అధికారి భూమేష్ మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్నటువంటి మార్పుల కారణంగా మానవుడు ఎన్నో అనారోగ్యాలకు,ఎన్నో రకాల పంటలకు



నష్టపోతున్నారనీ,మూగ జీవాలు కూడా నష్టపోతున్నాయనీ అన్నారు.దేవుడంటే పకృతి దానికి అనుకూలంగా జీవిస్తే,సహజంగా అన్ని అందిస్తుందని, ప్రకృతి అత్యాశకు కాకుండా అవసరానికి వాడుకుంటే పకృతితో కలిసి జీవించవచ్చునని అన్నారు.25 సంవత్సరాల పడిపోయిన చెట్లను,మళ్లీనాటి జీవం పోస్తున్నారని పకృతి ప్రేమికుడు సుంకి శాల సత్తయ్య గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాఘవులు,డిప్యూటీ రేంజర్ పద్మ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్, మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి,గ్రామ కార్యదర్శి రాజేష్ కుమార్,గ్రామ సేవా సమితి అధ్యక్షులు నల్ల గంగారెడ్డి, మాజీ సర్పంచ్ నిరటి శ్రీనివాస్,నాయకులు కొమ్ముల ఆది రెడ్డి,కొక్కు శేఖర్,కనపర్తి శ్రీనివాస్,పోతవేణి ప్రదీప్ గౌడ్, నాయిని నరేష్ గౌడ్,అనంత స్వామి,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,అటవీ శాఖ అధికారులు, కారోబార్ కిషోర్,తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు,పార్కు నిర్వాహన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ప్రజా ప్రతినిధులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ సీ-2కు చెందిన సింగరేణి వీటీసీ ఇన్స్ట్రక్టర్ మార్తా లక్ష్మీ-వీరన్న కుమారుడు క్రాంతి కుమార్-సుమ వివాహ రిసెప్షన్ వేడుకలు సింగరేణి కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీరావు, తాజా మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి-జ్యోతి రెడ్డి,కొప్పుల రవీందర్ రావు-అనిత, టీబీజీకేఎస్ యూనియన్ ఆర్.జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, రామగిరి మండల ఆర్ఎంపి సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ సుంకే.ప్రవీణ్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం కిరణ్, స్థానిక నాయకులు ఎండీ అధామ్, ఒడ్నాల రాధాకృష్ణ, ఒడ్నాల.రఘుపతి, ఇజ్జగిరి సంపత్, వాచ్ రిపేర్ రఘు,రిటైర్డ్ గెస్ట్ హౌస్ ఇన్చార్జి రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.





# స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు ప్రారంభించిన ఎంపీడీవో భీమ జయశీల

**సూర్య బోయినపల్లి**



మండల స్థాయిలో ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో బీమా జయశీల పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ విలా సాగర్ లో ఇట్టి వేదికను ఏర్పాటు చేయడం అభినందించే తగ్గ విషయం. విద్యార్థిని విద్యార్థులు పోటీ ఇవ్వడం క్రీడలలో గొప్పతనం. గెలుపు ఓట ములు సహజం క్రీడల పట్ల విద్యార్థులకు ఆసక్తి ఉంటది. క్రీడతో పాటు విద్యను అభ్యసించాలి మీరు ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి ఆస్కా రం ఉంటుంది . మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ఎదగాలని ఆశిస్తున్నాను. గ్రామీణ క్రీడలు ప్రోత్సహించడానికి ఎస్ జి ఎఫ్ ముఖ్య ఉద్దేశం కోకో, వాలీబాల్,అథ్లెటిక్స్ క్రీడలు మానసిక శారీరిక దారు ఢ్యం మానసిక ఉల్లాసంతో పాటు మంచి అలవాటు అలవర్చుకోవ డానికి ఎంతో ఉపయోగపడతాయి. వాలీబాల్,కోకో, అథ్లెటిక్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రావణ్ కుమార్, ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో గ్రావెల్ రోడ్డును ప్రారంభించిన ఎంపీడీవో రాధ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో బతుకమ్మ తెప్పనుండి తిప్పని రాజయ్య పొలం వరకు 9 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రావెల్ రోడ్డును పనుల జాతర ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం రోజున చందుర్తి ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ భీమరాజు కళ్యాణి కనకరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర ప్రారంభంను మండలంలోని సనుగుల గ్రామంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు గేదలను పంపిణీ చేస్తూ ప్రారంభించారని అలాగే రామన్నపేట గ్రామంలో పనుల జాతర ప్రారంభోత్సవంలో భాగంగా గ్రావెల్ రోడ్డును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని పనుల జాతరలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం చేపట్టిన పనులను వినియోగించుకొని లబ్ధి పొందాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ఎంపీఓ ప్రదీప్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పనుల అప్పగింత అధికారుల తీరుపై ఎంపీడీవోకు ఫిర్యాదు

## - గ్రామసభ నిర్వహించకపోవడంపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నాయకులు ఎంపీడీవోనీ కలిసి అధికారులపై ఫిర్యాదు చెస్విఆర్షయు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరైన సి.ఆర్.ఆర్.ఎస్సీ సబ్ ప్లాన్,ఈజిఎస్ పనులను చేయుటకు గ్రామసభ లేకుండా వివిధ వ్యక్తులకు పనులు అప్పగిస్తున్నారని,ఏ పనిని ఎవరికి అప్పగించాలనే విషయంపై గ్రామసభ నిర్వహించి, గ్రామసభలో ఆమోదం తెలిపిన వ్యక్తికి మాత్రమే అట్టి పనిని చేయుటకు అర్హుడుగా భావించి తీర్మానం చేసిన తర్వాతనే ఆ వ్యక్తికి పని అప్పజెప్పాలి అని అన్నారు.కానీ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎవరికి నచ్చిన వ్యక్తి ఉంటే వారికి పనులు ఇవ్వడం జరుగుతుందని,అలా చేస్తే బాధ్యతరాహిత్యం కింద వస్తుందని అన్నారు. గ్రామసభల తీర్మానం ప్రకారమే పనులు అప్పగించాలని ఎంపిడిఓ నీ కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,తంగెళ్ల రమేష్, చింతలపల్లి గంగారెడ్డి,అత్తినేని గంగారెడ్డి,బర్కం కృష్ణమూర్తి,తలారి రాజేష్,కొసరి మహేష్, రాణవేణి రవీందర్,ఎడ్మల జగదీశ్వర్ రెడ్డి, మంద రమేష్,సాగర్, రాజేందర్, నారాయణ,మోహన్ రెడ్డి,వెంకటేష్, ఆదిరెడ్డి,ప్రసాద్,దశరథం, శంకర్, తిరుపతి, మల్లయ్య, రాజేశ్వర్ రావు,మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో యోగా తప్పనిసరి

## - రాష్ట్ర యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్

**సూర్య కరీంనగర్**

జిల్లాలోని ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలలో యోగా తప్పనిసరి చేయాలని రాష్ట్ర యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు. కరీంనగర్లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలోని యోగా హాల్లో శుక్రవారం తెలంగాణ యోగ అసోసియేషన్ అనుబంధ సంస్థ అయినటువంటి జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగ పోటీల ఎంపికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి యోగాలో శిక్షణతో భవిష్యత్తులో ఉన్నత స్థితికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ప్రతి పాఠశాలలు యోగ అమలకై జిల్లా యోగా అసోసియేషన్ పక్షాన కోచ్‌ల అందుబాటుతో పాటు సరిపడా ఆర్థిక వనరులు సమకూర్చనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి ఇంట్లో ప్రతి సభ్యుడు యోగాలో భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలో యోగా అభివృద్ధికి జిల్లా యోగా అసోసియేషన్ విశేషంగా కృషి చేస్తున్నట్లు . జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన ఘనత మన జిల్లా క్రీడాకారులది అన్నారు. క్రమశిక్షణకు అంకితభావంతోడైతేనే క్రీడల్లో



రాణించగలరన్నారు. మన సంస్కృతికి ప్రతీకైనా యోగాను పరిరక్షించేందుకు యోగా పాటుపడుతుందన్నారు. రాష్ట్ర స్థాయి యోగా పోటీలో కరీంనగర్ క్రీడాకారులకు ఎదురులేదని ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ రాష్ట్రస్థాయిలో విజేతలుగా తిరిగి రావాలన్నారు. కరీంనగర్ జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి నూతనంగా స్పోర్ట్స్ పాలసీలు తీసుకొచ్చినట్లు చెప్పారు. దీని ద్వారా క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలతో పాటు క్రీడాకారులకు భారీ నజరానాలు లభించనున్నట్టు తెలిపారు. ప్రతి క్రీడాకారుడు నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా అంకిత భావంతో శిక్షణ పొందితే క్రీడలో రాణించవచ్చున్నారు. రాష్ట్రస్థాయి యోగా పోటిలో జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి ఎక్కువ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. సీనియర్స్ విభాగంలో జరిగిన ఈ ఎంపికల పోటీలో జిల్లాలోని వివిధ ప్రాంతాల చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, పేట అధ్యక్షులు అంతటి శంకరయ్య గౌడ్ కోచులు జి రామకృష్ణ, పి మల్లేశ్వరి, పి సాగర్, ఏ ఆనంద్ కిషోర్, స్వరూప చారి, వీణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెడల్స్ ప్రధానం చేసినారు.



# జనహిత పాదయాత్రను విజయవంతం చేద్దాం

## - నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

ఈ నెల 24న చొప్పదండి నియోజకవర్గం లో జరిగే జనహిత పాద యాత్ర మరియు 25న శ్రమదానం కార్యక్రమాల ను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ముకరంపుర లోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో సమాయత్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉమ్మడి జిల్లా మంత్రులు, శాసన సభ్యులు మరియు ముఖ్యనాయకులు పాల్గొనే ఈ పాదయాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతి ఒక ఉమ్మడి జిల్లాలోని ఒక నియోజక వర్గంలో మొదటి దఫా పాదయాత్ర జరుగుతుందని ఈ పాదయాత్రలో నగరంలోని 66 డివిజన్ల నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నరేందర్ రెడ్డి కోరారు. ఈ నెల 24 న గంగాధర మండలం ఉప్పరిమల్యాల నుండి ప్రారంభమై కురిక్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు పాదయాత్ర కొనసాగుతుందని 25 న ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం ఉంటుందని ఈ రెండు రోజులు తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని ఇది మంచి అవకాశంగా భావించాలని ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని నరేందర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజ్, సీనియర్ నాయకులు సమద్ నవాబ్, చర్ల పద్మ దన్న సింగ్ డివిజన్ల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాజస్థానీ కార్మిక వ్యాపార వ్యవస్థ... గో బ్యాక్...

## - తెలంగాణలో కులవృత్తులు, వ్యాపారుల ఉపాధి కరువు

**సూర్య జమ్మికుంట**

తెలంగాణలో కులవృత్తి కార్మికుల ఉపాధిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజస్థానీల నుండి రక్షించాలని శ్రీ విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాజస్థానీ రాష్ట్ర వ్యాపారుల వ్యాపారం తీరు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపారాలను తలపిస్తున్నాయని, పొట్టకూటికోసం రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుండి వలస వచ్చిన వ్యాపారులు తెలంగాణ రాష్ట్రంలోని వ్యాపారుల, కార్మికుల పొట్టను కొడుతూ ఉపాధి లేకుండా చేస్తున్నారని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇతర రాష్ట్రాల వ్యాపారుల నుండి స్థానిక వ్యాపారుల, కులవృత్తి కార్మికుల ఉపాధిని పరిరక్షించాలని కరీంనగర్ జిల్లా జమ్మికుంట శ్రీ విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర సంఘ నాయకుల పిలుపుమేరకు శుక్రవారం ఇతర రాష్ట్రాల వ్యాపార విధానాలపై బందుకు పిలుపునిచ్చారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక



సీఐ రామకృష్ణ గౌడ్, పోలీసులు విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ రాజస్థానీలకు మేము వ్యతిరేకం కాదన్నారు. వారి వ్యాపార కార్మిక విధానాలతో ఉపాధిని కోల్పోతున్నామని, స్థానిక కులవృత్తి వ్యాపార యువతకు ప్రభుత్వాల నుండి ఆదరణ కరువు కావడంతో ఉపాధి నిర్వీర్యమై, బ్రతుకు దయనీయంగా మారిందన్నారు. హైదరాబాద్‌కి పరిమితమైన రాజస్థానీ వ్యాపారాలు, కార్మిక వ్యవస్థ నేడు పల్లెల్లోకి వ్యాప్తి చెంది స్థానిక కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తుందని, ఈ విధానంతో స్థానిక కార్మికులు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాజస్థానీ వ్యాపారులు స్థానిక ప్రజలకు నాసిరకం వస్తువులను విక్రయిస్తూ అధిక లాభాలను పొందుతున్నారని, మన రాష్ట్రంలో పొందిన లాభాలను వారి రాష్ట్రాలకు తరలిస్తున్నారని వాపోయారు. రాజస్థానీలకు మేము వ్యతిరేకులం కాదని, వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి స్థానిక వ్యాపారులకు కార్మికులకు న్యాయం చేసేలా నిర్ణయం తీసుకొని, స్థానిక వ్యాపార కార్మికుల ఉపాధిని పరిరక్షించాలని కోరారు. అరెస్టు అయిన వారిలో ఉమ్మడి సూరచారి, కైరోజు రాజమౌళి చారి, దురిశెట్టి రాజు చారి పోలోజు రవీంద్ర చారి, ఉమ్మడి రవీంద్ర చారి, కందారపు రాజేష్ చారి, కైరోజు సంపత్ చారి, ఉమ్మడి సంపత్ చారి, ఐలాపురం శ్రీనివాస్, శ్రీ పెల్లి సదానంద చారి, ఉమ్మడి రాజయ్య చారి, చెల్లోజు సదానందం చారి, బండ్ల రమేష్ చారి, సజ్జనకు సమ్మయ్య చారి, సజ్జనపు వీరాచారి, క్రాంతిలు ఉన్నారు.

# శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్‌లో వరలక్ష్మీవ్రతం, కుంకుమ పూజ

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్లో శ్రావణ శుక్రవారం పర్వది నాన్ని పురస్కరించుకొని ప్రతీ సంవత్సరం నిర్వహించే విధంగా ఈ సంవత్సరం కూడా వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజా కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పూజా కార్యక్రమాన్ని దావులూరి మురళీధర్ ఘనంగా నిర్వహించారు. వరలక్ష్మీ పూజ, కుంకుమ పూజల ప్రాశస్త్యాన్ని, శ్రావణ మాస శుక్రవారాల్లో వీటి ప్రత్యేకతను వివరించి, సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా వాతావరణం ఆధ్యాత్మికతను, పవిత్రతను చాటిచెప్పింది అని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పిడి వకులాదేవి, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీని వాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, పాఠశాల మాతాజీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన ప్రధానోపాధ్యాయులుకి ఘన స్వాగతం

**సూర్య కరీంనగర్**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ఎండి కాలనీ తెలుగు మీడియం పాఠశాలలో నూతనంగా ప్రమోషన్‌పై నియామకం కాబడి నేడు పాఠశాల విధులలో చేరినటువంటి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు షమీం నాజ్‌ని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ముంతాజ్ ఫాతిమా, భాస్కర్ రెడ్డి, అశోక్, రవి, పిడి బన్సీ లాల్, మురళీ కృష్ణ, మైథిలి, సంపత్, సిఆర్పిలు శ్రీనివాస్, నరోత్తం, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించిన కమిషనర్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ పారిశుద్ధ్యంను పరిరక్షించే పనుల్లో నిత్యం నిమగ్నమై ఉండే హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తనిఖీకి వెళ్లి అక్కడ ఉపాధ్యాయుడుగా మారి పిల్లలకు పాఠాలు బోధించారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో వంద రోజుల పారిశుద్ధ్య పనుల్లో భాగంగా పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు తనిఖీ చేసి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రతాప వాడ, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉపాధ్యాయుడుగా మారి పిల్లలకు గణితం, కథలు బోధిం చారు. ఈ సందర్భంగా పిల్లలకు నైతిక విలువల గురించి వివరిస్తూ చీమ, పావురం కథను బోధించారు. అక్షరాలను పలకడం ఎలా...? ఎలా పలకాలి అన్న విషయాలను బోధించి, ప్రాథమికోన్నత పాఠశాలలో స్థాన విలువలు అంకెలు అనే అంశాన్ని బోధించారు. కాగా పాఠశాల తనిఖీకి వచ్చి పిల్లలకు ఓపికగా పాఠాలు చెప్పిన కమిషనర్ సమ్మయ్యను ఉపాధ్యా యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుమతి, జ్యోతిరాణి, సాధుల విజయ లత, పుల్ల ఝాన్సీ ప్రసూన, రాధిక, రాజశ్రీ, మొగిలి, చంద్ర ప్రభాకర్, సిఆర్పి దామోదర చారి తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాలకు శ్రావణ శుక్రవారం శోభ

## - ఘనంగా కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**

మహిళలు, భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకోగా దేవాలయాలు శ్రావణ శుక్రవారం శోభను సంతరించుకున్నాయి. జగిత్యాల రూరల్ మండలం పొలాసలో 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఓడిబియ్యం సమర్పించారు. శ్రీ లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం గావించి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల భజనలతో ఆలయం లలితామాతనామ స్మరణతో మారుమ్రోగింది. లలితమాత ఆలయానికి పెద్ద



సంఖ్యలో మహిళా భక్తులు రావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించగా భక్తులు స్వీకరించారు. జగిత్యాల పట్టణం చింతకుంట వద్ద శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో మాతలు అమ్మవారికి కుంకుమ పూజలు చేసి, పంచామృతాలతో అభిషేకం చేసి, లలితాసహస్ర నామ పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. అష్టలక్ష్మి దేవాలయం, శివాలయం, సహస్రలింగాల దేవాలయం, తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ ఫౌండరి ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,రమేష్ రెడ్డి, ఉటూరి కళ్యాణి, అర్చన, రంగ ప్రసన్న, ఆడెపు వనజ, అపర్ణ, పెద్ది అశ్విని,గట్టు భాగ్యలక్ష్మి, మహేందర్, రాజేష్, వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు అజయ్ శర్మ,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయ శ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన పేదల సొంతింటి కల...

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య జూలపల్లి**

సొంత ఇల్లు నిర్మించు కోవాలనే పేద ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నమూనా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు. కోనరావుపేట గ్రామంలో పూర్తయిన 3 ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశాలకు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల కల అన్నారు. ఎన్నో ఏళ్లుగా స్వంత ఇంటి కోసం పేదలు నిరీక్షిస్తున్నారని, ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందించడంతో ప్రజలు ఆనందం



వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గ్రామానికి కనీసం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని ప్రజా ప్రభుత్వంలో మండలానికి 345 ఇండ్లు మంజూరు చేశామని అందులో 169 ఇల్లు నిర్మాణ దశలో, మిగతావి ప్రారంభ దశలో ఉన్నాయని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు,కాంగ్రెస్ నాయకులు లోక జలపతి రెడ్డి, మెతుకు కాంతయ్య, ఈర్ల స్వామి,కూసుకుంట్ల రాంగోపాల్ రెడ్డి,పోట్టాల శంకర్, సిరికొండ కొమురయ్య, కొమ్మ పోచాలు, బండి స్వామి,గడ్డం కిష్టారెడ్డి, ఎంపీడీవో పద్మజ, హౌసింగ్ పీడీ రాజేశ్వరరావు, ఏఈ నవ్య, పంచాయతీ రాజ్ డిఈ రాజమౌళి, ఏఈ రాజశేఖర్,ఎంపీఓ శేషయ్య సూరి, ఏపి ఎం సదానందం,టిఏ బూరుగు శ్రీకర్, ఐకెపి ఎపిఎం సుధాకర్,సిసి జ్యోతి,వివోఏలు మాధవి, స్రవంతి, సల్మా వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# గ్రామాల్లో ఉపాధి పనుల జాతర

## - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య,మంథని రూరల్**



మంథని మండలంలోని గ్రామీణాభివృద్ధికి బాటలు వేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ఉపాధి పనుల జాతర కార్యక్రమం నిర్వహిస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి, ఉపాది కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉపాధి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంథని మండలం పుట్టపాక గ్రామంలోఉపాధి పనుల జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి కల్పన,జలనిధి కింద నీటి సంరక్షణ పనులతో పాటు, వ్యవసాయ పోలాలకు బాటల నిర్మాణం, ఫల వనాల పెంపకం చేపడుతున్నామని అన్నారు. అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల మరుగుదొడ్లు, పశువులు, మేకలు, కోళ్ల షెడ్‌లు, వ్యవసాయ చెరువులు,ఓపెన్ బావులు, నర్సరీలు,తోటలు,నీటి సేకరణ చెరువులు, రోడ్లు,చేపల చెరువులు,చెక్ డ్యామ్‌ల నిర్మాణంతో సహా విస్తృత శ్రేణి గ్రామీణ పనులను ఉపాధి పథకం ద్వారా చేపట్టవచ్చని తెలిపారు. గ్రామీణాభివృద్ధి కోసం ప్రజా ఉద్యమంగా ఉపాది పనుల జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐటి,పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గ్రామాల అభివృద్దికి అనేక నిధులను మంజూ రు చేస్తూ గ్రామాల సర్వతోముఖాభివృద్దికి కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు తోనే మంథని నియోజకవర్గం రూపురేఖలు మారుతా యని అన్నారు. ఈ సందర్భంగా రేపాక ఓదెలు పశువుల కోట్టానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ భూమి పూజ చేశారు. అనంతరం నూతనంగా బదిలీపై వచ్చిన మండల పంచాయతి అధికారి అనిల్ రెడ్డిని ఈ సందర్భం గా శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి, పుట్టపాక ప్రత్యేక అధికారి అనిల్ రెడ్డి,నాయకులు చాట్లపల్లి సంతోష్,హుస్సేన్ భీ, కన్నూరి రాజబాబు, తిరుపతి, సుదర్శన్, మిట్ట రాజు, పంచాయతి కార్యదర్శి దేగ సరిత, ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త ప్రవీణ్, అంగన్ వాడి టీచర్లు కల్వల రాజేశ్వరి, కన్నూరి శ్రీలత, ఏఎన్ఎంలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

## - ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి

**సూర్య కోనరావుపేట**

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే హలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలగందుల బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ పోరాటంతో అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అందజేస్తున్నాయని,ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితంగానే వికలాంగుల, ఆసరా పెన్షన్ అమలైందని, 2023 సంవత్సరములో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగులకు, ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్ను పెంచి అందజేస్తామని రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ పెన్షన్ పెంచి



అందజేయడం లేదని, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3 న హైదరాబాద్ పట్టణంలో పెన్షన్ పెంపుకై మహా గర్జన సభను నిర్వహించడం జరుగుతుందని, ఈ మహా గర్జన సభకు జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని బిక్షపతి మాదిగ కోరారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు కుమ్మరి రవి, వెంకట్రావుపేట బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడిలో శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమం

**సూర్య, వీణవంక**



శుక్రవారం సభలో భాగంగా వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలోని అంగన్ వాడి సెంటర్లలో శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సుగుణ శుక్రవారం సభను ఉద్దేశించి మాట్లాడుతూ... గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని, చిన్నపిల్లల పట్ల తల్లులు జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ ప్రవళిక, హెచ్ఎం సత్యం, టీచర్స్ వేణు, రజిత, క్రాంతి, ఆశా సరిత, ఏడబ్ల్యూటీలు స్వరూప, లావణ్య, ఏవైఏ సమ్మక్క, పిల్లల తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

# జిల్లా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం

## - జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శుక్రవారం తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్న కారణంగా మాతా శిశు కేంద్రంలోని అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని, స్థల సమస్యల ఉన్న ఆసుపత్రికి వచ్చే రోగులను వెనక్కి పంపకుండా వైద్యం అందిస్తున్నామని అన్నారు. సామాజిక మాధ్యమాలలో ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్స్ లేక వెనక్కి పంపిస్తున్నారని అసత్యపు వార్తలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆసుపత్రిలో బెడ్స్ నిండినా కూడా తర్వాత వచ్చే పేషెంట్లను వెనక్కి పంపకుండా నవారు ( ఫోల్డింగ్ కాట్లు)మంచాల పై వైద్య సేవలు అందిస్తున్నామని,అవసరం ఉన్న మందులు అన్ని సమకూర్చుకున్నామని అన్ని రక్త పరీక్షలు హాస్పిటల్ లో నే అవుతాయని,100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకున్న తర్వాత స్థల సమస్య తగ్గుతుందని మా సామర్థ్యానికి మించి పని చేస్తున్న సిబ్బందిని ప్రజలు అర్థం చేసుకోవాలని వారి వంతు సహకారం అందించాలి అని పేర్కొన్నారు.

# అదుపు తప్పి లారీ బోల్తా

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మూలమలుపు వద్ద శుక్రవారం వేగంగా వస్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. భోపాల్ నుండి రాజమండ్రి కి వెళ్తున్న లారీ కాలేజీ మూలమలుపు వద్ద అదుపు తప్పి కాలేజీ కాంపౌండ్ గోడను ఢీకొని బోల్తా పడింది. కాగా ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. ఈ ప్రాంతంలో అనేకసార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. గతంలో వేగంగా వస్తున్న అనేక లారీలు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోడను ఢీ కొనడం జరిగింది. గతంలో కాలేజీ గదులను కూడా వేగంగా వచ్చిన లారీ ఢీకొన్న సంఘటన జరిగింది. ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల వాహనదారులు వేగంగా రావడంతో మూలమలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి.అప్సర్ అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులను పెట్టాలని కోరుతున్నారు.

# "పనుల జాతర"లో అభివృద్ధి పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో "పనుల జాతర" కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యాయి. పశువుల షెడ్డులు, గొర్రెల షెడ్డు లు, పళ్ళ తోటల పెంపకం, పొలం గట్లపై మొక్కల పెంపకం, కమ్యూనిటీ, డ్రైనేజీ చివర సోక్ పిట్ ల నిర్మాణం, వ్యక్తిగత సోక్ పిట్ ల నిర్మాణం చేసుకునే లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం, మార్క్ అవుట్ ఇవ్వడం అంగన్వాడీ కేంద్రాలకు భూమి పూజ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదే విధంగా ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసిన వేజ్ సీకర్స్ లకు, వికలాంగులకు, గ్రామ పంచాయతీ పరిధిలో జలవనరుల నిర్వహణ లో భాగంగా ఫారం పాండ్స్, చెక్ డ్యామ్స్ సోక్ పిట్స్ ద్వారా లబ్ధి పొందుతున్న రైతులకు, స్వచ్ఛంద మొక్కలు నాటి సంరక్షిస్తున్న రైతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బద్రి శైలజ రాణి, ఎంపీవో దేవరకొండ ఉమేష్, ఈసీ మౌనిక, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ లు ఎండి.షరీఫ్, కవిత,టిఏ అఖిల, అన్ని గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, విఓఏలు, ఎస్ హెచ్ జి మహిళలు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, లబ్దిదారులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రైతులు అధిక వర్షాలకు ఉద్యాన పంటలలో జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఉద్యాన శాస్త్రవేత్త డా.బి.భాస్కర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**





ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు రైతులు ఉద్యాన పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రామగిరి ఖిల్లా లోని కృషి విజ్ఞాన కేంద్రము, ఉద్యాన శాస్త్రవేత్త డా. బి. భాస్కర్ రావు తెలిపారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న, కురిసిన ప్రాంతాలలోని పొలాల నుండి నిల్వ ఉన్న అదనపు నీటిని బయటకు పంపి వేయాలని, మొక్కలు సమృద్ధిగా పెరగడానికి పోషకాల మోతాదును పెంచాలని, వ్యాధికారక శిలీంద్రాలను, చీడపీడలను తగ్గించడానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

### పండ్ల తోటలు:-

లేత తోటల్లో చనిపోయిన మొక్కలను తిరిగి నాటుకోవాలని, నేలను వెంటనే సాగు చేసినట్లయితే అధికంగా ఉన్న తేమ త్వరగా ఆరుతుందని, పడిపోయిన చెట్ల వేరు వ్యవస్థ బాగున్నట్లయితే చెట్లను లేపి మొదలు వద్దకు మట్టిని ఎగదోయాలని సూచించారు. లేత తోటల్లో వాలిపోయిన మొక్కలను సరిచేసి మట్టిని ఎగదోసి, కర్రతో ఊతమివ్వాలని, తర్వాత 19:19:19 నీటిలో కరిగే పాలిఫిడ్ ఎరువును 5 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలి, అలాగే మొక్క చుట్టూ 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటి కలిపిన మందు ద్రావణాన్ని నేలలో ఇంకేలా పోయాలి, గాలులకు విరిగిపోయిన చెట్ల కొమ్మలను కత్తిరించి చివర్లకు కాపర్ ఆక్సి క్లోరైడ్ను పేస్టులా చేసి పూయాలి లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటి కలిపి పిచికారి చేయాలన్నారు. వేళ్ళతో సహా చెట్లు పడిపోయినట్లయితే పూర్తిగా తీసివేయాలని, 5 సంవత్సరాలలోపు ఉన్న చెట్లను తోటల యొక్క పరిస్థితిని బట్టి తిరిగి నాటుకోవాలి లేదా మొదలు చుట్టూ మట్టిని ఎగదోసి మొక్క కదలకుండా చేయాలన్నారు. అదే విధంగా మామిడిలో తెగుళ్ల ఉధృతిని తగ్గించడానికి కార్బన్డిజం అనే మందును 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, పురుగుల తాకిడి నివారించుకోవడానికి 0.3 మిల్లీ లీటర్ల ఇ మిడాక్లోపిడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, 10 గ్రాముల 13.0.45 నీటిలో కరిగే ఎరువు మల్టీకే మరియు బోరాన్ 1.25 గ్రాములు లీటరు నీటి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.

### కూరగాయ పంటలు :-

పడిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు దగ్గర మట్టిని ఎగదోయాలని, మొక్కలు సరిపోయినంత ఆకులు, కొమ్మలతో ఉన్నట్లయితే 0.3 శాతం 13.0.45 నీటిలో కరిగే మల్టీకే లేదా 2 శాతం యూరియా ద్రావణాన్ని 2–3 సార్లు మొక్క తడిచేట్లుగా వారం రోజుల వ్యవధిలో పిచికారి చేసుకోవాలన్నారు. కూరగాయ పంటలు కొత్తగా విత్తిన లేదా నాటినట్లయితే వాటిని తీసి వేసి మరల నాటుకోవాలని తెలిపారు.

### మిరప పంటలు :-

పడిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు దగ్గర మట్టిని ఎగదోయాలని, నారు కుళ్ళు తెగులు నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటర్ నీటిలో కలిపి నారుమడి మొత్తం తడిచేలా పిచికారి చేయాలని తెలిపారు. ఈ సమయంలో వేరుకుళ్ళు తెగులు వచ్చే అవకాశం ఉంది కావున కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బండిజం 1 గ్రాము లీటర్ నీటిలో కలుపుకొని మొక్కల మొదల్లో వేరు బాగా తడిచేటట్టు పోయాలని, మొక్కలకు సరిపోయినంత ఆకులు కొమ్మలు ఉన్నట్లయితే 2 శాతం యూరియా ద్రావణాన్ని పిచికారి చేయాలని తెలిపారు.

### పసుపు పంటలు:-

నీరు అధికంగా ఉన్న ప్రాంతాల్లో దుంప కుళ్ళు ఎక్కువగా ఆశిస్తుంది ఇందుకుగాను లీటర్ నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ కలుపుకుని ఆ మందును దుంప కుళ్ళు తెగులు సోకిన మొక్కల మొదలు తడిసేట్లు పోయాలన్నారు. దుంప కుళ్ళు నివారణకు ఎకరానికి 200 కిలోల వేప పిండి వేయాలి, ముంపు కు గురైన పొలాల్లో నత్రజని, ఇనుము దాతు లోపాలు వస్తాయి కాబట్టి ఎకరానికి 30 కిలోల యూరియా 15 కిలోల మూరేట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేయాలని, ఇనపధాతు లోప నివారణకు 5 గ్రాముల అన్న బేది మరియు ఒక గ్రాము నిమ్మ ఉప్పును లీటర్ నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. ఆకుమచ్చ తెగుళ్ళ ఆశిస్తాయి కాబట్టి లీటర్ నీటికి 1 మిల్లీలీటరు ప్రోపికోనజోల్ అనే మందును 15 రోజుల వ్యవధితో రెండు సార్లు పిచికారి చేయాలని సూచించారు.

### పూల తోటలు:-

మొక్కలపై 2 శాతం యూరియా లేదా 1 శాతం 13.0.45 నీటిలో కరిగే ఎరువు మల్టీకేను 2–3 సార్లు పిచికారి చేయాలని, ఆకుమచ్చ తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1 మిల్లీ లీటరు లీటర్ నీటికి కలిపి వారం రోజులు వ్యవధిలో 1–2 పర్యాయాలు పిచికారి చేయాలని, కోతకు సిద్ధంగా ఉన్న పువ్వులను వీలైనంత త్వరగా కోసుకోవాలని, పువ్వులను కోసిన తర్వాత మార్కెట్ పంపే లోపు వాటిని తాత్కాలికంగా బాగా గాలి, వెలుతురు వచ్చే ప్రదేశంలో నిల్వ చేయాలి. వీలైనంత త్వరగా పువ్వులను మార్కెట్ పంపించాలని తగిన సూచనలు, సలహాలు, జాగ్రత్తలు తెలిపారు.

## పనుల జాతరను ఉపాధి జాబ్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలి.

**-ఎంపీడీవో గంగాల లలిత.**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లో పనుల జాతరను ఉపాధి హామీ జాబ్ కార్డ్ దారులు సద్వినియోగం చేసుకోవాలి అని ఎంపీడీవో గంగాల లలిత అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పనుల జాతర ను నిర్వహించారు. ఇందులో పశువుల పాక గొల్లపల్లి కమాన్ పూర్ రొంపి కుంట జూలపల్లి పెంచికలపేట గ్రామాల్లో పనులను ప్రారంభించారు. అలాగే కోళ్ల ఫారాలను పేరా పల్లి రొంపి కుంట గ్రామాల్లో గడ్డి పెంపకం గుండారం గ్రామంలో నాగారం గ్రామంలో పశువుల పాక ప్రారంభించారు. సిద్ది పల్లెలో పంచాయతీ భవనానికి భూమి పూజ నిర్వహించి కొబ్బరి చెట్ల పెంపకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లలిత మాట్లాడుతూ ఉపాధి హామీ జాబ్ కార్డు దారులకు వివిధ పనులను మంజూరు చేయనుందని పేర్కొన్నారు. అలాగే ఉత్తమ ఉపాధి హామీ కూలీలు మరియు ఉత్తమ గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆయా గ్రామ పంచాయతీల్లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మాదాసు లావణ్య సీనియర్ అసిస్టెంట్ వంశీ తో పాటు సుజాత, సుమలత ,కిష్ట స్వామి, ఎం పి ఓ గ్రామ కార్యదర్శి అల్వాల మారుతి, అంబటి శంకర్, బచ్చల ప్రసాద్, రామ్మోహన్, జంజర్ల అమల, అమీనా భాను, మొల్మూరి తిరుపతి, ప్రవళిక తో పాటు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఏలువాక సతీష్, మల్యాల కుమార్, రవి, పెంచికలపేట రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతరలో, పలు కార్యక్రమాలకు భూమి పూజ

**సూర్య, ఎండపల్లి /వెల్గటూర్**



సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ,ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలం లోని రాజక్క పల్లి, శాఖాపూర్, గ్రామాలలో, పనుల జాతర కార్యక్రమంలో భాగంగా రాజక్క పల్లి గ్రామంలో నూతనంగా వేసిన సిసి రోడ్లను మార్కెట్ కమిటీ చైర్మన్, గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఎంపీడీవో కృపాకర్, ఆధ్వర్యంలో నూతనంగా చేపట్టే పనులను భూమి పూజ, శంకుస్థాపనలు సీసీ రోడ్ల ను, ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మెరుగు మురళి గౌడ్, బందెల ఉదయ్ గౌడ్, మాచి ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, మేడి మల్లేష్, దూరిశెట్టి మల్లేశం, వేముల ప్రవీణ్, ఎర్రోళ్ల సతీష్, కొండ్ర రవి, పత్తిపాక తిరుపతి, బోడ కుంటి తిరుపతి, శేఖర్, శ్రీకాంత్, పోశయ్య, ఎండి నజీర్, ఎండి అనిల్, కుంటాల రాజు, తనుగుల సురేష్, కోలా కానీ రవి, గర్వందుల శ్రీనివాస్, గ్రామ ప్రజలు ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## కందికట్కూరు "రైలు బడి"లో నా పుస్తకం-నా కథ రీడింగ్ కార్యక్రమం.

**సూర్య, ఇల్లంతకుంట.**



మండలంలోని కందికట్కూరులోని ప్రాథమిక పాఠశాల (రైలు బడి)లో పఠనాసక్తిని పెంచే నా పుస్తకం-నా కథ రీడింగ్ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి సిహెచ్. శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు.పాఠశాల విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచేందుకు నా పుస్తకంనా కథ' అనే నినాదంతో పాఠశాల విద్యాశాఖ రీడింగ్ క్యాంపెయిన్ కు అనుగుణంగా కార్యక్రమాన్ని చేపట్టారు. పుస్తకాలను తమ సొంతంగా భావించేందుకు, సృజనాత్మకత పెంచేందుకు,ప్రపంచ అక్షరాస్యత దినోత్సవమైన సెప్టెంబరు 8వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనుపోజు రాజు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక నూతన తహశీల్దార్‌గా అనుపమ రావు

**సూర్య, వీణవంక**



వీణవంక తహశీల్దార్ అంబటి రజిత బదిలీలో భాగంగా గంగాధరకు వెళ్లగా గంగాధర నుండి వీణవంక తహశీల్దార్ గా అనుపమ రావును బదిలీ చేయడంతో శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆమెకు తహశీల్దార్ సిబ్బంది ఆహ్వానం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎవరికైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించి తమ సమస్యలను తీర్చుకోవాలని ఆమె కోరారు.

## కళాకారులను ప్రభుత్వం గుర్తించాలి

**- జానపద కళాకారుడు మారం ప్రవీణ్ కుమార్ (పప్పీ)**

**సూర్య, వేములవాడ:**



కళాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని జానపద కళాకారుడు మారం ప్రవీణ్ కుమార్ (పప్పీ) అన్నారు. శుక్రవారం ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా మీడియా ముఖంగా కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వ్యక్త పరిచారు.సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా భావితరాలకు కలలను అందించే కళాకారులు నేడు కనుమరుగయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఉపాధి లేక, తమ కలలను ఎక్కడ ప్రదర్శించలేక, సరైన ఆర్థిక స్తోమత లేక కళాకారులు కనుమరుగవుతున్నారని వాపోయారు. ప్రభుత్వాలు సైతం కొంతమంది ఆదరణ పొందిన కళాకారులకు మాత్రమే గుర్తింపునిచ్చి, మిగతా కళాకారులను గాలికి వదిలేసిందని ఆవేదన చెందారు. ప్రతిభ ఉన్న ప్రతి ఒక కళాకారుని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఎంతోమంది కళాకారులు పొట్టకూటి కోసం కూలి పనులు చేస్తూ బతుకుతున్నారని పేర్కొన్నారు. ఇది జానపద దినోత్సవ శుభాకాంక్షలు సంబరంగా జరుపుకోవాల్సిన రోజు కాదని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మా కలలను బయట పెట్టేందుకు అలాగే కళాకారుల భద్రత కోసం పదివేల మంది కళాకారులతో కలిసి ఐటిఎఫ్ సంస్థను స్థాపించామని, ఐ టి ఎఫ్ ద్వారా కళాకారుల ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఇటీవల కళాకారులపై దాడులు జరగడం బాధను కలిగించిందని అన్నారు. కళాకారులకు కనీసం ఉండేందుకు ఇల్లు లేదని, కళాకారులకు కనీస భద్రత సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. కళాకారులకు పని కల్పించి, కళాకారుల పట్ల పెద్దన్న పాత్ర వహించాలని కోరారు. కళను నమ్ముకొని ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటూ ఉన్నవారికి కాకుండా కేవలం కళ ద్వారా సునాయసంగా డబ్బులు సంపాదించుకుంటూ జీవితాన్ని సాఫీగా గడుపుతున్న వారికి ఈ శుభాకాంక్షలు తప్ప మాలాంటి పేద కళాకారులకు కాదని అన్నారు.

## గ్రామాల్లో ముమ్మురంగా పనుల జాతర

**సూర్య, ఎలిగేడు**



ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులజాతర పై శుక్రవారం ఎలిగాడు మండలంలోని గ్రామాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించారు. గ్రామాల్లో పశువుల పాకలు, సేంద్రియ ఎరువుల తయారీ, ఇంకుడు గుంతల ఏర్పాటు, చెక్ డ్యాముల నిర్మాణం, పండ్ల తోటల పెంపకం పారిశుధ్య నిర్వహణ, ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, తదితర అంశాల పై గ్రామ సభ ల లో రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు ఎలిగేడు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలోపాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ పి డి రాజేశ్వర్, డి ఈ ఈ పరమ చారి, ఎంపీడీఓ భాస్కర్ రావు, తహసీల్దార్ యాకన్నా,ఎంపీవో కిరణ్,పి ఎ సి ఎస్ చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి, ఎ పి వో సదానందం, ఎ పి ఎం గీతా, ఎ ఈ లు నవ్య, రవీంద్ర నాథ్ పంచాయతీ కార్యదర్శులు పున్నమయ్య, శిరీష, హరి బాబు,మహేష్ సురేష్, అంజలి, లలిత, మాసోద్దీన్, శివ కుమార్, శ్రవణ్ కుమార్, టి ఎ రంజిత్, వి వో ఎ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ అసోసియేషన్ ఎన్నిక

**సూర్య, వేములవాడ**

వేములవాడ వాటర్ ప్లాంట్ అసోసియేషన్ కార్యవర్గంను గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆకుల దేవేందర్, ప్రధాన కార్యదర్శి బొడిగె దుర్గయ్య, ఉపాధ్యక్షులు కుమ్మరి బాబు, క్యాషియర్ బాలాజీ రవీందర్ రెడ్డి, సహా యాక కార్యదర్శి మధు, కార్యవర్గ సభ్యులు వేణు, రాజు, శ్రీనివాస్, తిరుపతి నియామకం అయ్యారు.



# సుల్తానాబాద్ పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

సూర్య - సుల్తానాబాద్



ప్రణాళికబద్ధంగా సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని జెడ్పి బాలురు హై స్కూల్ లో రూ .32 లక్షల నిధుల తో ఆధునికరించిన గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్ లో రూ.5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలోనే కోటి 50 లక్షలతో పట్టణంలో సుల్తానాబాద్ ప్రభుత్వ హైస్కూల్ నూతన భవనానికి శంకుస్థాపన చేయనున్నట్టు చెప్పారు. ప్రైవేట్ స్కూళ్ల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. ఉన్నత విద్యను అభ్యసించిన క్వాలిఫైడ్ టీచర్లతో విద్యాభ్యాసం చేస్తున్నారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే పట్టణంలో 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి శాంతినగర్ వరకు రోడ్డు విస్తరణ, నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా 63 లక్షల రూపాయలతో ఆర్ అండ్ బి షెటర్స్ కొత్త వాటిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే రూ.4 కోట్ల తో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మించనున్నట్టు తెలిపారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, డి దామోదర్ రావు,జానీ, పన్నాల రాములు, ఉస్తెం గణేష్,కుమార్ కిషోర్, పన్నాల రాములు, కందుకూరు ప్రకాష్, ముస్త్యాల రవీందర్, పోచం, కె. ప్రకాష్ రావు,హౌసింగ్ పీడీ రాజేశ్వర్ రావు, ఎంపీడీవో,దివ్య దర్శనం, ఎంఈఓ రాజయ్య, హెడ్మాస్టర్లు రత్నాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ జేఈ సచిన్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గుజ్జుల

సూర్య ఓదెల



ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన తోట చంద్రయ్య తండ్రి తోట లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి వారి వెంట బిజెపి జిల్లా నాయకులు చౌదరి మహేందర్, పుల్లూరు పృథ్వీరాజ్, తాజుద్దీన్, కొంగర అనిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త అనుమానస్పద మృతి

సూర్య ధర్మారం



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం మల్లపూర్ గ్రామం లో విషాదం చోటుచేసుకుంది.మల్లపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త బీ ఆర్ ఎస్ నాయకుడు గంధం నారాయణ శుక్రవారం నాడు వ్యవసాయ పొలం వద్ద కరెంట్ షాక్ తో మృతి చెందాడు. దీనితో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఉదయం పొలం వద్దకు వెళ్లి మధ్యాహ్నం అయినా ఇంటికి తిరిగి రాలేదు ఫోన్ చేసిన సమాధానం రాకపోవడం తో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా విగితా జీవిగా పడి ఉన్నాడు ఆయనను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగ అప్పటికే మృతి చెందాడు. మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఈ ఘటన పై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధర్మారం ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**- నిమ్మపల్లిలో విషాదం**

సూర్య కోనరావుపేట



అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మ పల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన బోయిని మల్లేశం (55) స్థానికంగా దర్జీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మల్లేశం గత కొద్ది సంవత్సరాలనుండి ప్రోస్టేట్ గ్రంధి సమస్యలతో కడుపునొప్పి భరించలేక రెండుసార్లు సర్జరీ చేసుకున్న వ్యాధి నయం కాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై నా చావుకు ఎవరు కారణం కాదని, నాకు ఎవరు శత్రువులు లేరని సూసైడ్ నోట్ రాసుకొని గ్రామ శివారులోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య బోయిని లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కుంటను పూడుస్తున్న కాంట్రాక్టర్

సూర్య ఓదెల



ఓదెల నుండి పెగడపల్లి వరకు నిర్మించే బహుళ రహదారి విస్తరణ పనులు జరుగుచున్నవి . ఈ క్రమంలో ఓదెల గ్రామపంచాయతీ పరిధిలో గల సర్వే నంబర్ 371 బై శెట్టి చెరువులో రోడ్డుకు ఇరువైపుల తీసిన వ్యర్థ తారును, మట్టిని వేసి పూడుస్తున్నారు. రహదారికి ఇరువైపుల మట్టి తీసి సమనంగా రోడ్ వేయకుండా అన్యాయంగ బైశెట్టి కుంటను పూడుస్తున్నారని, కాంట్రాక్టర్ అజయ్ రావు అనే అతను రాజకీయ ఒత్తిళ్లకు లొంగి రహదారి సమాన రీతిలో తీసుకు వెళ్లకుండా, స్థానిక రాజకీయ నాయకుని బంధువులకు అనుగుణంగా రోడ్డు నిర్మాణం చేస్తూ కాంట్రాక్టర్ అక్రమ చర్యల వలన కుంట కింద ఉన్న రైతులకు నీటి ఎద్దడి, మత్స్యకారులకు చేప పిల్లల పెంపకం కొరకు వేసిన చేప పిల్లలు చనిపోయే ప్రమాదం పొంచి ఉంది. చేపల అమ్మకం జీవనాధారం చేసుకుని అందులో ఉన్న చేపలు చనిపోవడం వలన మత్స్యకారులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే గ్రామంలోని వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం వలన చేపల ఎదుగుదల లేకపోవడం జరుగుచున్నది. వినాయక విగ్రహాల నిమజ్జనం చేయడం వలన వినాయక సాగర్ గా పేరొందిన ఈ కుంట ను పూడ్చడం వలన మత్స్యకారులకు అన్యాయం జరగడమే కాకుండా భవిష్యత్తులో వినాయక విగ్రహాల నిమర్జనానికి అవకాశం లేకుండా పోతుంది. ఈ విషయం పై విచారణ జరిపించి త్వరితగతిన తగిన చర్యలు తీసుకుని గ్రామ ప్రజలకు, రైతులకు, మత్స్యకారులకు న్యాయం చేయగలరని ఓదెల మత్స్యకారుల సంఘం నాయకులు, రైతులు కలిసి స్థానిక ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెండం రాములు ,తూడి సురేష్ ,పెండం ఓదెలు, తూడి ప్రవీణ్, తూడి రాజయ్య ,పసెడ్ల స్వామి, పోషవేనా విజ్జిగిరి, తూడి కుమారస్వామి, తూడి శంకర్ ,మంద రాజయ్య, తీగల కొమురెల్లి, మంద ఆశాలు ,పసెడ్ల సంపత్, గరిగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్‌లో పనుల జాతర

సూర్య,రాయికల్



రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మండల ప్రత్యేక అధికారి, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ దేవేందర్ రెడ్డి ఓ లబ్ధిదారుడికి సంబంధించిన పశువులపాకకు ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల జాతర కార్యక్రమం గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని,సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణం,గృహ నిర్మాణాలు,ఇంకుడు గుంతలు తదితర పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.అనంతరం ఈజీఎస్ కూలీలకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్,ఫ్యాక్స్ చైర్మన్ రాజలింగం,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రైతులు పొలం పనులలో విద్యుత్ తో జాగ్రత్తగా ఉండాలి

**- పొలం బాటలో విద్యుత్ అధికారులు**

**- ఎస్ఈ గంగాధర్, డీఈ లు ప్రభాకర్, బాలయ్య**

సూర్య, సెంటినరీ కాలనీ




రైతులు పొలం పనులలో విద్యుత్తుతో జాగ్రత్తగా వ్యవహరించాలని పెద్దపల్లి జిల్లా ఎన్.పి.డీ.సీ.ఎల్ విద్యుత్ ఎస్.ఈ వడ్లకొండ గంగాధర్ అన్నారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో శుక్రవారం ఎన్.పీ.డీ.సీ ఎల్ విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ఎస్.ఈ వడ్లకొండ గంగాధర్, మంథని డివిజన్ డీఈ వెగ్గలం ప్రభాకర్, టెక్నికల్ డిఈ బాలయ్య పొలం బాటలో పాల్గొని, రైతులతో ముచ్చటించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి, రైతులకు రక్షణ చర్యలను అధికారులు వివరించారు. ప్రతి రైతు తొందరపడి విద్యుత్ విషయంలో అజాగ్రత్తగా ఉండవద్దని వారు కోరారు. ముఖ్యంగా ఫ్యూజ్ పోయినప్పుడు విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, స్వతహాగా ఫ్యూజ్ వేసుకోవద్దని వారు కోరారు. సర్వీస్ వైర్ కు జాయింట్ ఉండవద్దని కోరారు. నాణ్యతమైన కెపాసిటర్లు ఏర్పరచుకోవాలని కోరారు. పీవీసీ బాక్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులకు విద్యుత్ సమస్యలపై ఇబ్బందులు ఉంటే తమ ప్రాంతంలోని అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఎన్.అశోక్, లైన్ మెన్‌లు, అసిస్టెంట్ లైన్ మెన్‌లు, జూనియర్ లైన్ మెన్‌లు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలం

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలం అయ్యారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్(బిఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పొన్నమనేని వేణుగోపాలరావులు అన్నారు. అడ్రియాల గనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో వారు మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం అలవెన్స్ మీద టాక్స్ మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులను మోసం చేసి 200 గజాల స్థలం, రూ.50 లక్షల రుణం కార్మికులకు ఇప్పిస్తామని చెప్పి ముఖం చాటేశారన్నారు. యాజమాన్యం కార్మికుల అలవెన్స్‌ల మీద పన్ను మినహాయించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ బిఎల్ ఆపరేటర్ జాడి వెంకటేష్ యూనియన్ లో చేరగా బిఎంఎస్ యూనియన్ కండువా కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో కేంద్ర కార్యదర్శి మాదాసి రవీందర్, ఆర్జీ–3 ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, బ్రాంచ్ కార్యదర్శి రౌతు రమేష్, కార్యదర్శి,ఫిట్ సెక్రటరీ పాక కృష్ణ, కార్యకర్తలు రమేష్, సురేష్, మహేష్, సంతోష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీ లో కింది క్వార్టర్ లకు డిమాండ్

**-169 క్వార్టర్ లు ఖాళీ...తీసుకున్నవి 15 మాత్రమే**

సూర్య, సెంటినరీ కాలనీ



ఆర్జీ–3 సెంటినరీ కాలనీలో ఉద్యోగులు నివసించే క్వార్టర్ లలో కింది క్వార్టర్ లకే డిమాండ్ కానవస్తుంది. శుక్రవారం ఆర్జీ–3 సెక్యూరిటీ కార్యాలయం ఆవరణలో జరిగిన క్వార్టర్ ల కౌన్సిలింగ్ ను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. 169 క్వార్టర్ లు ఖాళీ ఉండగా మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 65 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. తీరా 20 మంది ఉద్యోగులు హాజరయి 15 మంది మాత్రమే క్వార్టర్లను తీసుకున్నారు. దీనిని బట్టి ఇక్కడ పరిస్థితి అర్థమవుతుంది. 154 క్వార్టర్లు ఖాళీగా ఉన్నాయి. దీంతో కింది క్వార్టర్ ఖాళీ అయితే, ఇక నాయకుల తాకిడి ఎక్కువవుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కౌన్సిలింగ్ ఆర్జీ–3 జిఎం నరేంద్ర సుధాకరరావు ఆధ్వర్యంలో జరుగగా ఎస్వోటు జీఎం యం.రామ్మోహన్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తరచూ నేరాలకు పాల్పడే వారిపై "గ్యాంగ్ ఫైల్స్"

**-నేరం చేసిన వారికి కచ్చితంగా శిక్ష పడాలి -గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని**

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో తరచూ దొంగతనాలకు పాల్పడడం, నకిలీ విత్తనాల అక్రమ రవాణా, సరఫరా, రాబరీ, డెకైట్, గంజాయి ఇతర నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేసి చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఇక్కడి కమిషనరేట్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన జులై నెల నేర సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో సీపీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్ల వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీట్.. ఇతరాత్ర వివరాలను పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడంజరుగుతుంది అనే విషయాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధునాతన టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతులను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని సూచించారు. గతం లో నమోదై పెండింగ్ లో ఉన్న కేసులను



త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టుల్లో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందించాలని చెప్పారు. నేరం చేసిన వాడికి కచ్చితంగా శిక్షపడేలా చూడాలని అప్పుడే పోలీసులపై ప్రజల్లో నమ్మకం, భరోసా ఏర్పడుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ చాలన్ విధించాలని సూచించారు. సైబర్ క్రైమ్ అనేది ఒక పెద్ద సమస్యగా మారిందని, ప్రజలను అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలని చెప్పారు. గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలని, గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలుకు పంపితే అప్పుడు వారిలో భయం పుడుతుందని చెప్పారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన ఎవరిని విడిచి పెట్టేది లేదని సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రెండు జిల్లాల పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా గణేష్ ఉత్సవాలను భక్తితో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. గంజాయి నియంత్రణ లో భాగంగా పెద్దపల్లి జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్టు చేసి 157.102 కిలోల గంజాయి సీజ్ చేయడం జరిగిందని, మంచిర్యాల జోన్ పరిధిలో 34 కేసుల్లో 98 మందిని అరెస్ట్ చేసి చేసి 34.541 కిలోల గంజాయి సిజ్ చేసి నిందితులను పట్టుకోవడం లో కృషి చేసిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసాద్ రావు, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గాం ఎస్ఐ వెంకట్ స్వామి, మంచిర్యాల ఎస్ఐ తిరుపతి తో పాటు పలువురి సిబ్బందికి సీపీ క్యాష్ రివార్డ్ అందజేశారు. ఇంకా ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి సిహెచ్.శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**కొడిమ్యాల**



కొడిమ్యాల్ మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన కోలకాని మౌనిక శుక్రవారం ఉదయం 11 గంటలకు అదృశ్యమైనట్టు ఎస్సై సందీప్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాచుపల్లి గ్రామానికి చెందిన ఈగ శేఖర్ కు ముగ్గురు కూతుర్లు పెద్ద కూతురు అయిన మౌని కను ఇదే గ్రామానికి చెందిన కోలకాని మహేం దర్ తో ఈనెల 14న వివాహం జరిగింది. ఇటీవల అత్తవారి ఇంటి నుంచి వచ్చింది. శుక్రవారం ఉదయం 11 గంటలకు షాపింగ్ కి వెళ్లానని ఇంటి నుండి బయలుదేరి చాలాసేపటికి ఇంటికి రాకపోవడంతో తన ఫోను కు కాల్ చేయగా ఎలాంటి సమాధానం లేకపోవడంతో చుట్టుపక్కల బంధువుల ఇంట్లో వెతికిన ఆచూకీ దొరకపోవడంతో తండ్రి ఈగ శేఖర్ కొడిమ్యాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న గుర్తు తెలియని కారు

**-ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు**

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలం, నల్లగొండ గ్రామానికి చెందిన దండు కనకయ్య తండ్రి అంజయ్య, (45) అను అతను తేదీ 21-08-2025 న రాత్రి తన కుమారుడు తో తన యొక్క బైక్ టీవీఎస్ ఎక్సెల్ పై పూడూర్ రోడ్ నందు దింపి తిరిగి ఒంటరిగా అదే బైక్ పై ఇంటికి వస్తున్న సమయంలో రాత్రి సుమారు 9:30 గంటల ప్రాంతంలో చెప్యాల గ్రామ శివారులో తనకు ఎదురుగా ఏదో గుర్తుతెలియని కారు అతివేగంగా జాగ్రత్తగా వస్తున్న దండు కనకయ్య ని ఢీకొనగా దండు కనకయ్యకి తీవ్ర రక్త గాయాలైనది. అట్టి కారు డ్రైవరు యాక్సిడెంట్ అయినాక ఆగకుండ కారులో పారిపోయినాడు. దండు కనకయ్యని వరంగల్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినారని దండు కనకయ్య యొక్క భార్య దండు మంజుల తెలుపుతు దరఖాస్తు ఇవ్వగా కొడిమ్యాల ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**



మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు సందర్భంగా చిరంజీవి అభిమాన సంఘ మండల అధ్యక్షులు దూడం రామాంజనేయులు ఆధ్వర్యంలో మండల కేంద్రం బ్లాక్ చౌరస్తా సోనియాగాంధీ వద్ద శుక్రవారం నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి బత్తిని శ్రీనివాస్ గౌడ్ శనిగారపు తిరుపతి లక్ష్మణ చారి దూస వెంకన్న మురళి అనిల్ సాయి తదితరులు పాల్గొన్నారు

### మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదిన సందర్భంగా

## కరీంనగర్ లో రక్తదాన శిబిరం విజయవంతం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రామ్ చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత పిలుపు మేరకు పద్మభూషణ్ డాక్టర్ చిరంజీవి జన్మదినం సందర్భంగా కరీంనగర్ లో శుక్రవారం గాలిపెల్లి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర మెగా ఫ్యామిలీ అధ్యక్షులు వెలుపుల వెంకటేష్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు కోడూరి హరికృష్ణ గౌడ్ గారు విచ్చేసి రక్త దాన శిబిరాన్ని ప్రారంబించారు,వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా మెగా బ్రదర్స్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మెగా హీరోల పుట్టిన రోజుల వేడుకలలో భాగంగా ప్రతి ఏడాది రక్తదాన శిబిరాలతోపాటు పలు సేవాకార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న మెగా అభిమానులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రక్త దానం చేసిన వారిని అభినందించారు ఈ రక్తదాన శిబిరంలో మెగా అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తుమ్మ తిరుపతి,సీనియర్ చిరంజీవి అభిమాని బుర్ర శ్రీనివాస్ గౌడ్, కట్ల శ్రీనివాస్, కోట అరవింద్,గాలిపెల్లి కుమార్, కొమ్ముల కరుణాకర్, కొంకటి దిలీప్,గుమ్మడి మధు, గుండు రాజు, సుంకపక నరసింహం, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

**సూర్య వీణవంక/శంకరపట్నం**

మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన తడిగొప్పుల పోచయ్య (75) గత 3 సంవత్సరాలుగా తీవ్రమైన తొడ నొప్పితో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందినా నయం కాలేదు.దీనితో శుక్రవారం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు తడిగొప్పుల రాజయ్య ఫిర్యాదు చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా రంగు భాస్కరాచారి జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**



బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు, గంగిపల్లి -1 తాజా మాజీ ఎంపిటిసి రంగు భాస్కరాచారి 56వ పుట్టినరోజు వేడుకలు మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగు భాస్కరాచారిని ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కోసి చేసి స్వీట్లు పంపిణీ చేసి బిజెపి శ్రేణులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి మాట్లాడుతూ బిజెపి సీనియర్ నాయకులు రంగు భాస్కరాచారి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్ళు జరుపుకోవాలని రానున్న రోజుల్లో అత్యున్నత పదవులు పొందాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతిరాజు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు బొంగోని శ్రీనివాస్ గౌడ్, రాపాక ప్రవీణ్, నాయకులు మార్గొండా రమేష్ పటేల్, మీసా రమణయ్య, ఆరేపల్లి సునంద్ కుమార్, నందగిరి బలరాం, అశ్విన్ తేజ, భాషబోయిన ప్రదీప్,అఖిల్, మల్లేష్, మాచర్ల కోటేశ్వర్, వెంకటరాజం, కొమురెల్లి, మల్లారెడ్డి, రవి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## శ్రావణ శుక్రవారం భజన కార్యక్రమం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలకేంద్రంలో ని స్థానిక బేతాల స్వామి సన్నిధిలో శ్రావణ చివరి శుక్రవారం సందర్భంగా సాధుసజ్జన మండలి కళాకారులు భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కళాకారులు ఆలపించిన భజన సంకీర్తనలు అందరినీ ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమం లో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కళాకారులు రాజారి జనార్దన చారి, రాజయ్య, మేడిశెట్టి రాజు, దేవుడు మల్లేశం, నిర్వాహకులు పులి సత్యం, పులి నారాయణ, శిరిడి మల్లేశం, రాజారి విష్ణు, రఘురామ్, కత్తి శంకర్,రాజారి రవీందర్, సద్గుణ,సిరికొండ మల్లయ్య, బుర్ర రాజారామ్, మర్రి లక్ష్మన్, బుమేషం, రవి, శివరాజం వీణ వాయిద్య కళాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూదరి కి హైకోర్టు లో బెయిల్

**సూర్య సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్ కు శుక్రవారం హైకోర్టు లో బెయిల్ లభించింది. రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో ప్రేమ జంట వివాహ విషయంలో పోలీసులతో వాగ్వివాదం జరిగిన విషయం విదితమే. ఈ విషయంలో అప్పట్లో కేసు నమోదు చేసి మంథని కోర్టులో హాజరు పరిచారు. అప్పుడు బెయిల్ లభించింది. తిరిగి పెద్దపల్లి కోర్ట్ లో బెయిల్ రద్దు చేయాలని పోలీసులు పిటిషన్ వేశారు. దీంతో ఆయన బెయిల్ రద్దు అయింది. అప్పటి నుంచి అజ్ఞాతం లోకి వెళ్ళాడు. దీంతో హైకోర్టు లో బెయిల్ వచ్చింది. బెయిల్ రావడం పట్ల బిఆర్ఎస్ సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు కాపురబోయిన భాస్కర్, మాజీ ఎంపిటిసి దర్ముల రాజ సంపత్, మట్ట బైరెడ్డి, తదితరులు హర్షం వెళ్లబుచ్చారు.

# "జలపాతం" అందాలు చూడాల్సిందే..

## - కనుల విందు చేస్తున్న పాండవ లొంక - ప్రకృతి అందాలకు నిలయం..
## - పర్యాటక కేంద్రంగా మార్చాలి.. - శ్రావణమాసం.. సండే సందడి.. - పెరుగుతున్న పర్యాటకుల తాకిడి..



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఆ జలపాతం చూడాల్సిందే... అనేంతగా ప్రకృతి అందాలు కనువిందు చేస్తున్నాయి.. పరుచుకున్న పచ్చదనం.. చుట్టూ కొండలు.. కొండ పైనుంచి జాలువారే జలపాతం.. శ్రావణమాసం వస్తే చాలు.. ముఖ్యంగా ఆదివారం అయితే పర్యాటకుల సందడి.. హడావిడి అంతా ఇంతా కాదు.. అలాగే మారుతున్న కాలానికి అనుగుణంగా సోషల్ మీడియాలో జలపాతం వీడియోలు చక్కర్లు.. ఇది వేరే దేశమో.. ఇంకేదో రాష్ట్రమో కాదు.. పెద్దపల్లి జిల్లాలోని మారుమూల మండల మైన కాల్వ శ్రీరాంపూర్ సమీపంలో కనిపించే ప్రకృతి రమణీయమైన దృశ్యాలు.. కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి నుంచి ముత్తారం వైపు వెళ్లే మార్గంలో జాఫర్ ఖాన్ పేట నుంచి కేవలం నాలుగు కిలో మీటర్ల దూరంలో ఈ పాండవ లొంక ఉంది..

### - ఆహ్లాదం.. ఆధ్యాత్మికం..

పాండవ లొంక.. గుట్టల్లో ఎత్తయిన ప్రాంతం నుంచి జాలువారుతున్న జలపాతం ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఓవైపు ఆహ్లాదాన్ని పంచుతూనే మరోవైపు ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుతోంది. కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పేట, వెన్నంపల్లి శివారులోని రామగిరి ఖిల్లా గుట్టల సమీపంలో ఉన్న ఈ పాండవ లొంక జలపాతం పర్యాటకులను కనువిందు చేస్తుంది. చుట్టు ఎతైన గుట్టలు అందమైన అడవి జాలువారుతున్న జలపాతంను చూసేందుకు ప్రతి ఏడాది శ్రావణమాసంలో పర్యాటకులు తరచూ వస్తుంటారు. జలపాతానికి పక్కనే గల భీముని గద గుండంలో ఈత కొడుతూ ఆనందం చెందుతుంటారు. జలపాతానికి పక్కనే గల శ్రీరాముడు, ఆంజనేయుడు, గణపతి లక్ష్మి పాండవులు నాగదేవత శివలింగానికి భక్తిశ్రద్ధ లతో ప్రత్యేక పూజలు చేస్తారు. కుటుంబ సమేతంగా వనభోజనాలలో పాల్గొని ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తుంటారు. కాల్వ శ్రీరాంపూర్ మీదుగా వెన్నంపల్లి నుంచి ముత్తారం వైపు వెళ్లే మార్గంలో జాఫర్ ఖాన్ పేట నుంచి సుమారు నాలుగు కిలో మీటర్ల దూరం నడిచి వెళ్తే ఈ జలపాతం వస్తుంది. చుట్టూ సుమారు 100 ఎకరాల మీద బండరాళ్లతో పచ్చిక బయలు ఉన్న ఈ ప్రాంతంలో వన భోజనాల కోసం శ్రావణ మాసం, బాద్రపదం లో జిల్లాలోని పలు గ్రామాల నుంచి ప్రజలు చేరుకుంటారు.

### - రామ లక్ష్మణులు నడిచిన నేల..

ద్వాపర యుగంలో పాండవులు కొన్ని రోజులు ఇక్కడ వనవాసం చేసినట్లు పురాణాలు చెబుతున్నాయి. అదేవిధంగా రామ లక్ష్మణులు నడిచిన నేల కావడంతో ఈ ప్రాంతాన్ని పాండవ లొంక అని పిలుస్తుంటారని చెబుతుంటారు. ఆధ్యాత్మిక చరిత్రతోపాటు ప్రకృతి అందాలను



పంచుతున్న పాండవ లొంక ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పర్యాటకులతో పాటు ఇక్కడి ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

### - పర్యాటక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి.

పెద్దపల్లి జిల్లాలోని పర్యాటక కేంద్రాలపై ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా గతంలో మంత్రి శ్రీధర్ బాబు రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రూ. ఐదు కోట్ల నిధులను కూడా కేటాయించారు. అలాగే పెద్దపల్లి మండలం సబ్బితంలో గల గట్టుసింగారం జలపాతం అభివృద్ధి కోసం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రూ. 6 కోట్లను కేటాయించిన విషయం తెలిసిందే. వీటితో పాటు పాండవ లొంక జలపాతం అభివృద్ధి కోసం నిధులు కేటాయించి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### - ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళతా.

**- గోపగోని సారయ్య గౌడ్, మాజీ ఎంపీపీ.**



పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లి ఈ ప్రాంతానికి నిధులు కేటాయించేలా చూస్తా. పాండవ లొంకను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తనవంతుగా కృషి చేస్తా. ద్వాపర యుగంలో పాండవులు ఈ ప్రాంతంలో కొద్ది రోజులు వనవాసం చేయడం ఈ ప్రాంత వాసుల అదృష్టం. ప్రజల తాకిడిని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తాం..

## బీజేపీ నాయకుల ముందస్తు అక్రమ అరెస్ట్

**సూర్య సెంటినరీ కాలనీ :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసి పరిధిలో నీ రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ, మురుకు నీటి సమస్య, చెత్త చెదారం పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న తరుణంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు తెలంగాణ సెక్రటరేట్ భవన్ ముట్టడికి పిలుపుని వ్వగా రామగిరి మండలంలోని బిజెపి నాయకులను రామగిరి పోలీసులు ముందస్తు అక్రమ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ఒక నియంత పాలన చేస్తుందని, నిజంగా మీరు అభివృద్ధి చేసి ఉంటే ఈ అక్రమ అరెస్టులతో పనేంటని ఆయన ప్రశ్నించారు. ఈ రోజుల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఏ ఊరికి వెళ్లిన జనం తిరగబడుతున్నారని, 6 గ్యారంటీలు ఏమయ్యాయని నిడదీస్తున్నారని, ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయనీ ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న స్థానిక ఎన్నికలు నిర్వహించలేదంటే ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పని చేస్తుందో జనానికి అర్థం అవుతుందన్నారు. కేవలం స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని స్థానిక ఎన్నికలు ఎప్పుడు పెట్టిన ప్రజలు ఈ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన చెప్పుకొచ్చారు. అరెస్ట్ చేయబడిన వారిలో మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, మండల ఉపాధ్యక్షులు నాంసాని మహేష్, ఐరుగురాల సంపత్, కార్యదర్శి కొత్త కమలాకర్, పట్టణ అధ్యక్షుడు చిదురాల శివప్రసాద్ ఉన్నారు

## పల్లెల అభివృద్ధితోనే దేశ పురోగతి

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య కొడిమ్యాల**



పనుల జాతర-2025 లో భాగంగా శుక్రవారం కొడిమ్యాల మండల చెప్యాల, అప్పారావుపేట గ్రామాలలో చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచినప్పుడే దేశ పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు పనుల జాతరలో భాగంగా రాష్ట్రంలో 2,199 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి - ఉపాధి భరోసా పథకం క్రింద పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కాంపోస్ట్ గుంతలు, కోళ్ల ఫారాలు, పొలం బాటలు, నర్సరీల పెంపకం, జలనిధి, గ్రామ పంచాయతీలు, అంగన్వాడీ భవనాలు, పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ స్వరూప, చంద్రశేఖర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ,గోగురి మహిపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి,గుజ్జుల సునీల్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, మ్యాకల మల్లేశం, కాదారి మల్లేశం,మల్లా రెడ్డి,నోముల తిరుపతి రెడ్డి, అయిలయ్య, అజయ్, నర్సయ్య, అంజయ్య, శ్రవణ్, నాగార్జున, ప్రసాద్,రాజమల్లు, సత్యం, గోల్కొండ రాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నేత ను అరెస్ట్ చేశారు..

### కుస రవీందర్

**సూర్య బోయినపల్లి.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు మొదలైనట్లు తెలుస్తుంది. నిన్న, మొన్నటి వరకు అధికార పార్టీలో అంతా బాగున్నట్టు కనిపించినప్పటికి ఒక్కసారిగా ఇద్దరి నేతల మధ్య సెగలు భగ్గుమని, చివరికి అధికార పార్టీ ప్రజా ప్రతినిధి తన పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కుస రవీందర్ ను అరెస్ట్ చేయడంతో పార్టీలో అయోమయ పరిస్థితిలో ఏర్పడుతున్నాయి.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పలు అభివృద్ధి పనుల నిమిత్తం శుక్రవారం బోయినపల్లి మండలంలో పర్యటించనున్నారు.ఈ క్రమంలో నీలోజిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ముంపు గ్రామాల ఐక్యవేదిక కీలక నేత కూస రవీందర్ ను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి తరలించడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే సత్యంకు, రవీందర్ కు మధ్య విభేదాలు తలెత్తడం, ఎమ్మెల్యే సత్యంను రవీందర్ ప్రశ్నించడమే ఈ వివాదానికి దారితీసిందని అందుకే సత్యం పర్యటనల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రవీందర్‌ను ముందస్తు అరెస్టు చేసినట్లు తెలుస్తుంది. రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నేతను అరెస్టు చేశారని అన్నారు.

## నూతన తహశీల్దార్ కు సన్మానం

**సూర్య వీణవంక**

వీణవంక మండల నూతన తహశీల్దార్‌గా అనుపమ రావు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం మర్యాదపూర్వకంగా వీణవంక మండల దళిత సంఘాల నాయకులు, తెలంగాణ మాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తప్పెట రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పార్లపల్లి తిరుపతి, జీడి తిరుపతి, అంబాల రాజేష్, వడ్డేపల్లి శ్రీనివాస్, అంబాల రవి తదితరులు కలిసి శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో వికలాంగుడు మృతి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని అల్లీపూర్ గ్రామానికి చెందిన బరతాల రాజేందర్(30) వికలాంగుడు అనే వ్యక్తి నీ గురువారం రాత్రి జగిత్యాల నుండి రాయికల్ వస్తున్న ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందినట్లు రాయికల్ ఏఎస్ఐ దేవేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాజేందర్ వికలాంగుడు కావడంతో అల్లీపూర్ లోని హనుమాన్ గుడి దగ్గర నుండి ఇంటికి పాకుతూ రోడ్డు దాటుతుండగా,అదే సమయంలో జగిత్యాల నుండి రాయికల్ వైపు వస్తున్న ఏపి 15,ఎక్స్ 0104 నెంబర్ గల ఆర్టీసీ బస్సు ను డ్రైవర్ అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి మృతుడు రాజేందర్ ను ఢీకొట్టగా,అట్టి వ్యక్తి రెండు కాళ్లకు,కుడి చేతికి,ఇతర భాగాలకు బలమైన గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా,మెరుగైన చికిత్స గురించి ఎంజిఎం హాస్పిటల్ వరంగల్ కు తరలిస్తుండగా,మార్గమధ్యలో గంగాధర చేరుకునేసరికి మృతి చెందినట్లు తెలిపారు.ప్రమాదానికి కారణమైన డ్రైవర్ చొప్పరి సారయ్య మంచినీళ్ల బండ గ్రామం,అక్కనపేట మండలం కు చెందిన వ్యక్తి పై,మృతుడి తల్లి బరతాల గౌరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు రాయికల్ ఏ ఎస్సై దేవేందర్ తెలిపారు.

## వరద నీరు " తో మూతపడ్డ ఎల్లమ్మ దేవాలయం

**-ఆగ్రహం వెళ్లబుచ్చుతున్న గౌడ కులస్తులు**

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి ప్రభావితమైన లద్నాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం చుట్టూ వరద నీరు చేరింది. ఓసీపీ-2 ఓబీ కుప్పల పక్కనే ఉన్న ఈ దేవాలయంలోకి సింగరేణి తవ్విన నాలా నుండి వరద నీరు రావడంతో దేవాలయం కొద్దిభాగం మునిగిపోయింది. వర్షాలు తగ్గుముఖం పట్టిన ఇక నీరు బయటకు వెళ్లడం లేదు. ఈ నీరు మూలంగా గుడి తలుపులు తెరుచుకోవడం లేదు. పూజలు బంద్ అయ్యాయి. ఓసీపీ-2 వరద నీరు మూలంగానే దేవాలయం మూతపడిందని గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణ గౌడ్ ఆరోపించారు.

## కాంగ్రెస్‌కు రాజీనామా... బిఆర్ఎస్‌లో చేరిక

**సూర్య, హుజురాబాద్:**



హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి హైదరాబాద్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరినట్లు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. కాగా తనుగుల మాజీ సర్పంచ్ రామస్వామి, శంభునిపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పాపక్కపల్లి మాజీ సర్పంచ్ మహేందర్, శాయంపేట మాజీ సర్పంచ్ భద్రయ్య, నాగంపేట మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి, రాచపల్లి సదానందం, జైధ శ్రీనివాస్ లు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేయగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ%శ% చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనతో ప్రజలు విసిగి పోయారని అన్నారు. ప్రజలు గత బిఆర్ఎస్ పాలన పట్ల ఆసక్తి చూపుతున్నందంతో నాయకులు తిరిగి సొంతగూటికి వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలు పాల్గొన్న పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు

**సూర్య సెంటినరీ కాలనీ**

హైదరాబాద్ మేడ్చల్ జిల్లాలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర సిపిఐ కమ్యూనిస్టు పార్టీ నాల్గవ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో పలు అంశాలపై చర్చించారు. సింగరేణిలో కొత్త గనులు ప్రారంభించాలని, ప్రైవేటీకరణను రద్దు చేయాలని, కొత్త మైన్స్ సింగరేణి యాజమాన్యమే చేపట్టాలని, రైతులకు సరిపడా యూరియా వెంటనే సరఫరా చేయాలని, అసంఘటిత కార్మిక రంగానికి సమగ్ర చట్టం చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్టు లీకేజీలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని సత్వరమే నెరవేర్చాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు మినిమం వేజెస్ రూ.26,000/- చెల్లించాలని, విద్యా, వైద్యం పేద బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉంచాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని, తదితర అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ మహాసభలో పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు టి.సదానందం, వైవి రావు, జూపాక రామచందర్, కడారి సునీల్, గౌతమ్ గోవర్ధన్,ప్రీతం సూర్య, తదితరులు పాల్గొన్నారు.